# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 166 | శనివారం 14-06-2025 | పేజీలు : 12 | వెల-3


# జగన్... నా నుంచి నీకు మరో సవాల్



- వైసీపీ అధినేత జగన్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ సవాల్
- తల్లికి వందనం పథకంపై తనపై ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- పథకం డబ్బులు తన అకౌంట్‌లో పడుతున్నాయనడం అబద్ధమని వెల్లడి
- ఆరోపణలు నిరూపించడానికి 24 గంటల సమయం ఇస్తున్నట్లు ప్రకటన
- లేదంటే స్టేట్‌మెంట్ వెనక్కి తీసుకోవాలని, లేకుంటే చట్టపరమైన చర్యలని హెచ్చరిక

# 23 నుంచి తొలి అడుగు



- కూటమి ఏడాది సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం..
- ప్రజల్లోకి వెళ్లి అమలు చేసిన పథకాలను వివరించండి
- ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- ఏడాదిలోపే ముఖ్యమైన పథకాలన్నీ అమలు: సీఎం
- టీడీపీ నేతలు, కార్యకర్తలతో టెలీకానారేన్స్

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర?యించారు. ఈ నెల 23నుంచి నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని టీడీపీ శ్రేణులను ఆదేశించారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో శుక్రవారం ఆయన టెలీకానారేన్స్ నిర్వహించారు. ఏడాదిలో ప్రభుత్వ కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించాలని సూచించారు. ఇందులో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రచారం చేసే విషయంలో పోటీ పడాలని నిర్దేశించారు. 'మొదటి ఏడాది ఏం చేశామో చెప్పడంతో పాటు ప్రత్యర్థి పార్టీలు మనపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' అమలు చేశాం. ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం వర్తింపజేస్తున్నాం. 67.27లక్షల మంది విద్యార్థులకు రూ.10వేల కోట్లు విడుదల చేశాం. తల్లుల ఖాతాలో రూ.13వేలు, పాఠశాల అభివృద్ధికి రూ.2వేలు కేటాయిస్తున్నాం. గత ప్రభుత్వం 42లక్షల మందికే ఇస్తే వారికంటే ఘనంగా మన ప్రభుత్వం 25లక్షల మందికి అదనంగా పథకాన్ని అమలు చేస్తోంది. వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు అయితే మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747కోట్లు. ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులను కలుపుకుంటే ఇది రూ.10వేల కోట్లకు చేరుతుంది. తల్లికి వందనం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక పథకానికి ఇన్ని వేల కోట్లు ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ముఖ్యమైన పథకాలన్నింటినీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం. ఇంత చేస్తున్నా బుద్ధి, జ్ఞానం లేకుండా వైసీపీ వారు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్-6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది. ఇదే విషయాన్ని ప్రజలకు చెప్పండి. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడే వారికి అవకాశం కల్పించాలి. జూలై నుంచి కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తాం. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. విశాఖపట్నంలో 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5లక్షల మందితో నిర్వహిస్తున్నాం. అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా 2కోట్ల మందిని యోగాలో భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చంద్రబాబు అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా పలువురు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ
- వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు
- తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా

# తెలంగాణ గవర్నర్‌ను కలిసిన బాలకృష్ణ



## బసవతారకం ఆసుపత్రి రజతోత్సవాలకు ఆహ్వానం

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, పరిశోధనా సంస్థ 25వ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని గవర్నర్ జిష?దేవ్ వర్మను ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలక ృష? ఆహ్వానించారు. ఈమేరకు శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛరే అందించి వేడుకల్లో పాల్గొనవలసిందిగా కోరారు. వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొనడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# 725.. నో సర్టిఫై!



- జిల్లాలో 3970 స్కూల్ బస్సులు
- ఇంకా పూర్తికాని 725 బస్సుల ఫిట్‌నెస్
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం
- ఫిట్‌లో రవాణా శాఖ పాత్ర సున్నా
- 'అన్నీ' ప్రైవేటు సంస్థే.. తీవ్ర ఆరోపణలు
- తెరుచుకున్న పాఠశాలలు
- ఆందోళనలో తల్లిదండ్రులు

మీ పిల్లలు బడి బస్సులో వెళ్లి వస్తున్నారా? ఆ వాహనానికి ఫిట్‌నెస్ (ప్రయాణించే సామర్థ్యం) ఉందో లేదో చూసుకోండి మరి. ఎందుకంటే పాఠ శాలలు తెరిచేసినా ఇంకా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొం దని బస్సులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వందల్లో ఉన్నాయి. 2025-26 నూతన విద్యా సం వత్సరం ఈ నెల 12 నుంచి ప్రారంభమైంది. అ యితే ఇంకా ఉమ్మడి జిల్లాలో బడి బస్సుల సామ ర్థ్య పరీక్షలు అన్నిటికీ పూర్తి కాలేదు. ఫిట్‌నెస్ పూర్తయిన వాటిపైనా పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ప్రైవేటు పా ఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు బస్సుల్లోనే వెళ్లి వస్తుంటారు. విద్యార్థులను ఎక్కించుకునే బస్సులకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉం డాలి. ప్రతి ఏడాదీ ఈ సర్టిఫికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడు రెండేళ్లకు పొడిగించారు. మార్చి వరకూ రోడ్డు రవాణా అధికారులు నిబం ధనల ప్రకారం తనిఖీ చేసి ఆ ధ్రువపత్రాన్ని జారీ చేయడం జరిగేది. కానీ ఆ తంతును ప్రైవేటుకు అప్పగించడంతో ఫిట్‌నెస్‌పై ఆందోళన వ్యక్తమవుతోంది. కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో ఆటోమేటెడ్ టెస్టింగ్ సిస్టం ద్వారా ప్రైవేటు సంస్థ ఫిట్‌నెస్ ధ్రువీకరణ చేస్తోంది. కోనసీమ జిల్లాలో ఏటీఎస్ నిర్మాణంలో ఉండడంతో రవాణా అధికారులు వాహన సామ ర్థ్య పరీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇంకా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందని బస్సులు వందల్లో ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

**సర్టిఫికెట్ జారీ ఇలా..** రవాణా శాఖ ఆవిరావేం నుంచి స్కూల్ బస్సులకు ఆ శాఖే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చే స్తోంది. వాహనాన్ని రవాణా అధికారులు భౌతి కంగా నిబంధనల ప్రకారం తనిఖీ చేసి ఒక వేళ ఏవైనా మరమ్మతులు ఉంటే చేయించుకున్న త ర్వాత ధ్రువపత్రం జారీ చేసేవారు. చాలామంది అలసత్వం వహిస్తుండడంతో రవాణా శాఖ ఓ వెబ్‌సైటు రూపొందించింది. వెబ్‌సైటులో నేరుగా పాఠశాల యజమానులు బస్సుల వివరాలు,

# మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్



- ఇరాన్‌పై దాడుల అనంతరం ప్రధాని మోదీతో మాట్లాడిన నెతన్యాహు
- 'ఆపరేషన్ రైజింగ్ లయన్' లక్ష్యాలను వివరించిన ఇజ్రాయెల్ ప్రధాని
- ఇరాన్ అణు కార్యక్రమం ముప్పు గురించి మోదీకి వెల్లడి

# 725.. నో సర్టిఫై!

డ్రైవ ర్ల వివరాలను అప్‌లోడ్ చేసుకునేలా వెసులు బాటు కల్పించారు. వెబ్‌సైటులో స్కూల్ వివరాలను పూర్తిగా నమోదు చేయాలి. తర్వాత వచ్చే ధ్రువపత్రాన్ని ప్రింట్ తీసుకుని స్థానిక రవా ణా అధికారి వద్దకు వాహనంతో వెళ్తే నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించి బ్రేక్ నిమిత్తం చలానా కట్టిస్తారు.

**వైసీపీ నిర్వాకం** కానీ వైసీపీ ప్రభుత్వం ఈ విషయంలో కూడా నిర్వాకాన్ని వెలగబెట్టింది. శి క్షణ పొందిన అధికారులను కాదని ఫిట్‌నెస్ జారీని పూర్తిగా ప్రైవేటు సం స్థలకు అప్పగించింది. దానినే ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. వాస్తవానికి కేంద్రప్రభుత్వం ఈ విధానానికి సంబంధించిన నిర్దేశాలను అన్ని రాష్ట్రాలకూ జారీ చేసింది. అయితే చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉన్నా నియంత్రణ మాత్రం రవాణా శాఖ చేతుల్లోనే ఉంచారు. మన దగ్గర మాత్రం పూర్తిగా ప్రైవేటుకే ధారాదత్తంచేయడంతో 'రేటు' పెట్టి మరీ పనులు కానిచ్చేస్తున్నారని చెబుతు న్నారు. స్కూల్ బస్సుల సామర్థ్య ధ్రువీకరణలో కూడా రూ.4వేల నుంచి రూ.12వేల వరకూ అద నంగా వసూలు చేస్తూ బస్సు ఏటీఎస్‌కి వెళ్లక పోయినా, నెంబరు ప్లేట్లు మార్చి తీసుకొస్తున్నా పని కానిచ్చేస్తున్నారనే ఆరోపణలతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నా రు. ఒకవేళ పైసొమ్ము ఇవ్వకపోతే ఏదో సాకు చూపించి వేధిస్తున్నారని అంటున్నారు. ఇటీవల ఓ ఆటోవాలా ఫిట్‌నెస్‌కి వెళ్లగా పైసొమ్ము ఇవ్వ లేదనే సాకుతో వేధించడంతో ఆవేదనతో తన ఆటో అద్దం తనే బద్దలు కొట్టుకొని నిరసన తెలి పాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి సర్దు బాటు చేయాల్సి వచ్చింది. అలాగే ఎఫ్‌సీ ఒక వాహనం పేరున ఉండి.. మరో వాహనం నెంబ రుతో ఎఫ్‌సీ ఉం డడం వంటి కూ డా ఉంటున్నా య ని చెబుతు న్నారు. కొన్ని రాష్ట్రాలు ప్రైవేటు సంస్థ ఫిట్‌నెస్ చూసే ప్రదేశంలో రవా ణా శాఖ నుంచి అనుభవం కలిగిన అధికారులను నియమించి జాగ్రత్తగా అమలు చేస్తున్నాయి. మన దగ్గర మాత్రం పూర్తిగా ప్రైవేటుకే దాసోహం అయిపోయారు. ఆర్టీవోకి కూడా లాగిన్ అధికారం లేకుండా పోయి ంది. విద్యార్థుల విషయంలో ఈ తంతు ప్రమా దానికి కోరలు ఇచ్చినట్లుగా ఉందనే వాదన వినవస్తోంది.

**అటువైపు చూడొద్దు** సదరు ప్రైవేటు సంస్థ వైపు కన్నెత్తి చూడొద్దని రవాణా అధికారులకు ఆదేశాలు ఉండడంతో అచే తనంగా ఉండాల్సి వస్తోంది. అసలు నిబంధనలు పాటిస్తున్నారా? అనే విషయంలో కూడా స్పష్టత ఉండడం లేదు. ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ద్వా రా తనిఖీలు చేస్తున్నారని చెబుతున్నారు. అయితే ఆ యంత్రాల పనితీరుపై తనిఖీలు లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అధి కారులు చూస్తున్నారని అంటున్నా.. దానిలో నిజంపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. చట్టప్రకారం సుమారు 50 రకాల నిబంధనలను ఫిట్‌నెస్ కోసం తనిఖీ చే యాల్సి ఉంటుంది. వాటిలో కొన్నిటిని భౌతి కంగా పూర్తి చేయాలి. కానీ తూతూమంత్ర ంగా కానిచ్చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పైగా గతంలో కొవ్వూరు, రాజమండ్రిలో తనిఖీలు నిర్వహించే వారు. ప్రైవేటు కంపెనీ మాత్రం ఒకే చోట ప్రక్రియ పూర్తిచేస్తోంది. దీంతో వాహనదా రులు ఇబ్బంది పడుతున్నారు.

**తల్లిదండ్రుల బాధ్యత ఏంటి?** పిల్లలను ఉదయం స్కూల్ బస్సు ఎక్కించడం, సాయంత్రం దించి ఇంటికి తీసుకెళ్లడం ఒకటే తల్లిదండ్రుల బాధ్యత అనుకుంటే పొరబాటే. పిల్లలు ప్రయాణించే బస్సు, డ్రైవరు, కండక్టరు పరిస్థితులు గమనిస్తూ ఉండాలి. బస్సు కండీషన్‌ని పరిశీలిస్తుండాలి. యాజమాన్యం నిబం ధనలు పాటించకపోతే రవాణా, పోలీసు అధికారుల ద ృష్టికి తీసుకెళ్లాలి. డ్రైవర్, అటెండర్ తీరును గమని స్తుండాలి. వాహనం నడిపే సమయంలో, పిల్లలను ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు బాధ్యతగా ఉన్నాడా? సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారా? బస్సు లో పొగతాగడం, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం వంటివి చేస్తున్నారా? ముఖ్యంగా విద్యార్థినులతో వారి ప్రవర్తన ఎలా ఉంది? అనేవి రోజూ గమ నిస్తుండాలి. బస్సు సిబ్బంది ప్రవర్తన ఇబ్బందిగా ఉన్నాసరే తల్లిదండ్రులకు భయపడి కొందరు పిల్లలు విషయాలను దాస్తుంటారు. అందువల్ల పిల్లలను ఆరా తీస్తూ ఉండాలి. చాలామంది డ బ్బులు త గ్గుతాయని, బస్సు సదుపాయం లేక పోవడం వంటి కారణాలతో ఆటోల్లో కుక్కినట్లు పంపిస్తుంటారు. దీని వల్ల పిల్లలు స్కూల్‌కి చేరుకునే సమయానికి అలసిపోతారు. పైగా ప్రమాదం కూడా.

**ఈ బస్సుల సంగతేంటి..!** ఉమ్మడి తూర్పు గోదా వరి జిల్లాలో చూస్తే తూర్పు గోదావరిలో 1572 స్కూల్ బస్సులు ఉండగా 1300, కాకినాడ జిల్లాలో 1200కు 1050, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1203కు 900 బస్సులకు ఫిట్‌నెస్ పూర్తయింది. ఇంకా 725 బస్సులకు ఫిట్‌నెస్ పూర్తి కాలేదు. ఇవి రోడ్లపై తిరిగితే ప్రమాదాన్ని ఆహ్వానించినట్టే.

# జగన్... నా నుంచి నీకు మరో సవాల్:

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్ కు తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. తనపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తల్లికి వందనం' పథకానికి సంబంధించి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని లోకేశ్ ఆరోపించారు. "జగన్... నా నుంచి నీకు మరో సవాల్. తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేశ్ అకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు... ఈ ఆరోపణలను నిరూపించడానికి 24 గంటల సమయం ఇస్తున్నాను... దమ్ముంటే నిరూపించాలి" అని లోకేశ్ సవాల్ చేశారు. ఒకవేళ ఈ ఆరోపణలను నిరూపించలేకపోతే, చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకుని, జరిగిన తప్పును అంగకరించాలని లోకేశ్ డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ రకమైన అసత్య ప్రచారాలను ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. నేటి నుంచి తల్లుల ఖాతాలో నగదు జమ అవుతోంది. తల్లికి వందనం పథకంలో అందించే నగదు రూ.15 వేలు కాగా, ఇందులో రూ.13 వేలు విద్యార్థి తల్లి ఖాతాలో జమ అవుతుంది. మిగిలిన 2 వేలు పాఠశాల/కాలేజీ విద్యాభివ ృద్ధి నిధి నిమితం ఆయా జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ అవుతాయి. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన ఒక పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది.

# మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్‌కు చెందిన అణు, సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ దాడులు నిర్వహించిన అనంతరం ఈ సంభాషణ జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్య లక్ష్యాలను, ఇరాన్ అణు కార్యక్రమం నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నెతన్యాహు వివరించారు. నెతన్యాహు తనకు ఫోన్ చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం 'ఆపరేషన్ రైజింగ్ లయన్'తో మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ సైన్యం ఇరాన్‌లోని కీలక అణు, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) చీఫ్ హుస్సేన్ సలామీతో సహా పలువురు సీనియర్ కమాండర్లు మరణించినట్లు సమాచారం. నాటాంజ్ అణు ఇంధన శుద్ధి కర్మాగారంతో పాటు పలు అణు సంబంధిత కేంద్రాలు ధ్వంసమయ్యాయని తెలుస్తోంది.

**ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ ఆందోళన** ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ సుమారు 100 డ్రోన్లను ఇజ్రాయెల్ భూభాగం వైపు ప్రయోగించింది. అయితే వీటిలో చాలా వరకు డ్రోన్లను తమ రక్షణ దళాలు అడ్డుకుని కూల్చివేశాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ పరిణామాలు అంతర్జాతీయ సమాజంలో తీవ్ర ఆందోళనకు దారితీశాయి.

**నెతన్యాహు దౌత్య ప్రయత్నాలు** దాడులు ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు పలువురు ప్రపంచ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఇప్పటికే జర్మన్ ఛాన్సలర్, ఫ్రెంచ్ అధ్యక్షుడితో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌లతో కూడా త్వరలో మాట్లాడనున్నారు. "ఇరాన్ నుంచి ఎదురవుతున్న వినాశకర ముప్పు నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ అవసరాలను ఈ నాయకులు అర్థం చేసుకున్నారు" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వారితో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తామని నెతన్యాహు తెలిపినట్లు ఆ ప్రకటన వివరించింది.

**రాజకీయ పరిణామాలు, అమెరికా వైఖరి** ఈ ఘర్షణల దౌత్యపరమైన పరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్ చర్యలకు అమెరికా మద్దతు ఇస్తోందని ఆరోపిస్తూ ఇరాన్ అధికారికంగా అమెరికాతో అణు చర్చల నుంచి వైదొలగింది. మరోవైపు ఐక్యరాజ్యసమితి, చైనా, యూరోపియన్ యూనియన్ వంటి ప్రపంచ శక్తులు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని పిలుపునిచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడుల్లో వాషింగ్టన్ ప్రత్యక్ష ప్రమేయం లేదని చెబుతూనే ఇజ్రాయెల్ చర్యను ప్రశంసించారు. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే తదుపరి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన టెహరాన్‌ను హెచ్చరించారు.

# ఏలూరులో వేగ జ్యూయలర్స్ ప్రారంభం



**ఏలూరు రూరల్, జూన్ 13** : ఏలూరు జిల్లా ఏలూరు కొత్త బస్టాండ్ వద్ద విశాలమైన ప్రాంగణంలో వేగ జ్యువెలర్స్ షోరూమ్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ షోరూమ్‌ను సినీ నటి సంయుక్త మీనన్‌తో కలిసి సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలక ృష? శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలక ృష? మాట్లాడుతూ వేగ జ్యువెలర్స్ కస్టమర్లకు నాణ్యమైన సేవలను అంతర్జాతీయ ప్రమాణాలతో అందిస్తూ, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందన్నారు. సంయుక్త మీనన్ మాట్లాడుతూ ప్రతీ లక్ష రూపాయల కొనుగోలుపైన ఉచిత బంగారం నాణెం అందించడమే కాకుండా సంప్రదాయ నగల నుంచి ఫ్యాషన్ నగలు వరకు ఆభరణాలు అందుబాటులో ఉంచారని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన బంగారు, వజ్రాభరణాలను అందిస్తూ ప్రజల విశ్వాసం పొందిందని ఆ సంస్థ ఛైర్మన్లు, బండ్లమూడి రామోహ్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వనమా నవీన్‌కుమార్, డైరెక్టర్లు వనమా సుధాకర్ అన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎమ్మెల్యే అంబికా క ృష?, తదితరులు షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# చేనేతలకు వేతనాల పెంపు: మంత్రి సవిత




**అమరావతి, జూన్ 13**: వేలాది మంది చేనేతలకు లబ్ధిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర?యాన్ని ప్రభుత్వం తీసుకుందని రాష్ట్ర బీసీ, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖా మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆప్కోకు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మిక సహకార సంఘాల కింద పని చేసే నేత కార్మికులకు వేతనాలు, చార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం చేనేతలకు 50 సంవత్సరాలకే పింఛను ఇస్తామన్న హామీని నిలపెట్టుకునేలా ప్రతి నెలా రూ.4 వేల చొప్పున 92,274 మంది నేతన్నలకు పింఛను అందజేస్తున్నామన్నారు. మర మగ్గాలకు 500 యూనిట్లు, చేతి మగ్గాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. నేత కార్మికులతో పాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని తెలిపారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆప్కో, లేపాక్షి పని తీరు మరింత మెరుగుపరచడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎం)తో ఒప్పందం చేసుకున్నామన్నారు. పీపీపీ విధానంలో ఇతర రాష్ట్రాల్లో లేపాక్షి షోరూమ్‌లను ఏర్పాటు చేయబోతున్నామని సవిత తెలిపారు.

# కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు

**ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ**

**ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ చర్యలని విమర్శ**

**దర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్య**

**కాంగ్రెస్ హామీల అమలుపై కేటీఆర్ ప్రశ్నిస్తున్నందుకే కక్ష సాధిస్తున్నారని ఆరోపణ**

**ఫార్ములా-ఈ తో రాష్ట్ర ప్రతిష' పెరిగిందని వెల్లడి**

**కాంగ్రెస్ అందాల పోటీలతో పరువు తీసిందని వ్యాఖ్య**

ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల ద ృష్టిని మళ్లించేందుకే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే ఇందుకు నిదర్శనమని శుక్రవారం సామాజిక మాధ్యమం వేదికగా హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి కేటీఆర్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారని హరీశ్ రావు ఆరోపించారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్‌ఎస్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఫార్ములా–ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష' పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. "2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం క ృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ క ృషి చేసి ఫార్ములా వన్ వంటి ప్రతిష'త్మక రేస్‌ను భారతదేశానికి, అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి" అని హరీశ్ రావు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటగలిపిందని హరీశ్ రావు విమర్శించారు. "అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చారని స్పష్టమవుతున్నది. రేవంత్ రెడ్డీ.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్‌ఎస్ పార్టీ ఆపదు" అని హెచ్చరించారు.



# స్వచ్ఛందంగా రక్తదానం చేయండి: గవర్నర్



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ స్వఛ్ఛందంగా రక్తదానం చేయాలని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025ను 'రక్తాన్ని ఇవ్వండి. ఆశను ఇవ్వండి. కలిసి మనం ప్రాణాలను కాపాడుదాం' అనే ఇతివ ృత్తంలో జరుపుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలో విద్యార్థులు, యువత అందరూ ఏపీ రెడ్‌క్రాస్ మొబైల్ యాప్ ద్వారా రక్తదాతలుగా నమోదు చేసుకోవాలని, స్వఛ్ఛంద రక్తదానికి ముందుకు వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20 రెడ్‌క్రాస్ రక్త కేంద్రాల్లో రక్తదానం చేయాలని కోరారు.

# లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు: టీటీడీ





**తిరుమల, జూన్ 13**: శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది. లడ్డూ ప్రసాదంపై తెలంగాణకు చెందిన భక్తుడు చేసిన ఆరోపణలు అసత్యమని శుక్రవారం ఓ ప్రకటనలో స్పష్టంచేసింది. 'జూన్ 8న శ్రీవారి లడ్డూప్రసాదం తినేటప్పుడు నోట్లో గాయమైందని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్‌కుమార్ ఆరోపించారు. వైద్య పరీక్షల్లో నాలుక కొరుక్కోవడంతో గాయమైనట్టు తేలింది. టీటీడీ నుంచి నష్టపరిహారం పొందాలనే దురుద్దేశంతో లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో అతను చేసిన అసత్య ఆరోపణల్ని ఖండిస్తున్నాం' అని టీటీడీ పేర్కొంది.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎమ్మెల్సీ కవిత ఫోన్

ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే మొహర్రం పండుగకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి పలు కీలక అంశాలపై చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావ ృతం కాకుండా చూడాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వం 2023లో మొహర్రం నిర్వహణకు అవసరమైన నిధులను కేటాయించిందని కవిత గుర్తుచేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొహర్రం కోసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆమె తెలిపారు. 2024లో మొహర్రం సందర్భంగా ఏనుగుపై ఊరేగింపు నిర్వహించుకునేందుకు ముస్లింల సంప్రదాయం ప్రకారం అనుమతి కోరితే, ప్రభుత్వం నిరాకరించిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్య ముస్లింల మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు. ఈ ఏడాది మొహర్రం ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా, సంప్రదాయబద్ధంగా పండుగ జరిగేలా చూడాలని ఆమె మంత్రిని కోరారు.

# పంచాయతీ ఎన్నికలు.. మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

**స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు**

**జూలైలో సర్పంచ్ ఎన్నికలు ఉంటాయన్న మంత్రి సీతక్క వెల్లడి**

**త్వరలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కసరత్తును ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్క చేసిన ప్రకటన ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. జూలై నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ, "రాబోయే జూలై నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నాం. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది" అని తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని, ఇందుకోసం పార్టీలోని పాత, కొత్త నేతల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదివరకే పలుమార్లు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వివిధ జిల్లాల నేతలతో జరిగిన సమావేశాల్లో జూలైలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించినట్లు సమాచారం.

# నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన గుంటుపల్లి హరిబాబు





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల టేక్కే మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు బాధ్యతలు స్వీకరించారు . అనంతరం కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందరరేగా నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . రైతులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానన్నారు . ఈ బాధ్యత తీసుకున్న అనంతరం మరింత బాధ్యత నాపై పెరిగిందని రైతులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు . అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి , మంత్రులు నారా లోకేష్ కి , ఎన్ఎండి ఫరూక్ కి మరియు టీడీపీ నాయకులకు , అధికారులకు , శ్రేయోభిలాషులకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.

# ఎస్సీ, బీసీల పక్షపతి మాధర రావు దేశాయ్- అనుచరులు

**నందవరం పల్లె వెలుగు జూన్ 13** ఇప్పటికీ ఎప్పటికీ ఎస్సీ, బీసీల పక్షపాతి మాధవ రావు దేశాయి అని ఆయన అనుచరులు అన్నారు. శుక్రవారం వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మాధవరావు దేసాయ్ ఎస్సీ, బీసీలను కించ పరిచారని కొంతమంది ఎస్సీ బీసీ నాయకులు అంటున్నారని, ఆయన వాళ్ళను కించపరిచినట్లు ఎక్కడైనా రికార్డులు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలని కోరారు. రాయచూరులో ఏదో నాయకుని కలిశారని కొంతమంది అంటూ వెన్నుపోటు దారుడని చెబుతున్నారని, రాయచూరులో కలిసినటువంటి నాయకుడు తెలుగుదేశంలో ఉన్నటువంటి బీసీ నాయకులు కాదా అని, బీసీ నాయకులు కలిస్తే ఎందుకు బీసీ సోదరులు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. దేశాయ్ మాధవరావుకి బీసీ, ఎస్సీ సోదరుల ఏ మాత్రం కించపడితే మనస్తత్వం కాదని, మా నందవరం గ్రామంలో ఎస్సీ సోదరులు బీసీ సోదరులు కుటుంబ సభ్యుల్లో ఒకరుగా మాధవరావు ఉంటున్నారన్నారు. అలాగే ఇంకా నాలుగు సంవత్సరాలు అధికారం ఉంది కదా అని కొంతమంది ఎస్సి, బీసీలను రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేయడం మానుకొని, ఆయన మాట్లాడిన మాటలను మరొక్కసారి విని, ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు. మధవ రావు దేశాయ్ జూనియర్ అని మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రెండుసార్లు స్టే తేచ్చరని, ఆ విషయాన్ని ఆయన బాధతో వీడియో, పత్రికా పరంగా విడుదల చేయడం జరిగిందని, అందులో కూడా ఏ నాయకుడిని పేరు ప్రస్తావని తీసుకురాలేదని, తన బాధను మాత్రమే వ్యక్తపరిచారన్నారు. దాన్ని కూడా రాజకీయం చేస్తూ కొంతమంది నాయకులు పబ్బం



గడుపుకోవడం చాలా సిగ్గుచేటుగా ఉందన్నారు. అలాగే నరసింహన్న మీరు ఎవరో చెప్పిన మాటలు విని మాధవరావును కించపరిచారని, మీరు టిడిపి, మీ భార్య ఇంతకుముందు సిపిఐ లో ఉన్నారు. కుటుంబంలోనే అలా ఉంటే ఇంత పెద్ద సముద్రం లాంటి టిడిపిలో ఓడుదుడుకులు, కోపతాపాలు, విమర్శలు ఉంటాయని మీరు అర్థం చేసుకోని, సమస్యకు పరిష్కారం చూపాలి కానీ ఇలా చిచ్చుపెట్టే మాటలు మాట్లాడడం సరే పద్ధతి కాదని విమర్శంచారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఈరన్న, బోయ మోహన్, బోయ సుధానందా, వంకగడ్డ ఒలి సాబ్, శ్రీనివాసులు, సల్మాన్, నర్సింహులు, దావీదు, చాంద్ బాషా, ప ృథ్వీరాజు, హుసేని, చాంద్ బాషా, సుభాన్ పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా పవన్ కుమార్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12 :** బండి ఆత్మకూరు మండలం వ్యవసాయ శాఖ అధికారిగా పవన్ కుమార్ ను నియమిస్తూ వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పవన్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న స్వాతి వెలుగోడు మండలానికి వ్యవసాయ శాఖ అధికారిగా బదిలీ అయ్యారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి మండలంలో 6855 మంది రైతులు అర్హులుగా ఉన్నారని ఈ పథకం లబ్ధి కొరకు వెంటనే స్థానిక రైతు సేవా కేంద్రం నందు రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు అర్హుల జాబితా సంబంధిత రైతు సేవా కేంద్రం నందు అందుబాటులో ఉన్నది కనుక కేవలం ఈ కేవైసీ పూర్తి చేసుకున్న రైతులు మాత్రమే లబ్ధి పొందుతారని పేర్కొన్నారు.

## ప్రతి రైతు ఈ కేవైసి పక్రియ పూర్తి చేసుకొని అన్నదాత సుఖీ భవ పథకం లబ్ది పొందాలి

### మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి



**ముద్దనూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 13** ముద్దనూరు మండలంలోని రైతు సోదరులకు తెలియచేయడం ఏమనగా అన్నదాత సుఖీ భవ పథకం పొందాలి అంటే తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సంధరరేగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్ర సిబ్బంది ఇది వరకే ఆమోదించిన జాబితా వారి దగ్గర ఉన్నది.జాబితా లో ఉన్న ప్రతి రైతు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి బయోమెట్రిక్ పద్దతిలో వేలి ముద్ర వేసి ఈ కేవైసి పక్రియ పూర్తి చేసుకోవాలి అన్నారు.ఈ కేవైసి చేసుకుంటేనే అన్నదాత సుఖీ భవ పథకం నకు అర్హులు.కావున ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులు సిబ్బందిని సంప్రదించి ఈ కేవైసి పూర్తి చేసుకుని అన్నదాత సుఖీ భవ పథకం నిధులు లబ్ది పొందాలి అన్నారు. కావున రైతు సోదరులు ఎట్టి పరిస్థితుల్లో తప్పకుండా ఈ కేవైసి పూర్తి చేసుకోవాలి అన్నారు.ఈ నెల 20 వ తేదీ లోపు ఈ పక్రియ పూర్తి చేసుకోవాలి అని అన్నారు.

## భూముల వేలంపాటల్లో తగ్గిన ఆదాయం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో దేవాలయ భూములకు సంబంధించి ఏర్పాటు చేసిన వేలంపాటల్లో ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. శుక్రవారం గ్రామంలోని ముక్తేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించి ఒక ఏడాది నిమిత్తమై కౌలుకు గాను భూములకు వేలంపాటలు నిర్వహించారు. 27.29 ఎకరాలు ఉన్న భూమికి వేలం పాటలు నిర్వహిస్తే లక్షల్లో ఆదాయం తగ్గిపోవడం ఆందోళన కలిగించే విధంగా ఉంది. గత సంవత్సరం ఇదే భూములకు వేణు పాటలు నిర్వహిస్తే 11 లక్షల 55 వేల రూపాయల వరకు వేలంపాట జరిగింది. గురువారం నిర్వహించిన వేలంపాటలో ఐదు లక్షల 36 వేల రూపాయలు వచ్చాయి. ఆరు లక్షల 19 వేల రూపాయల వరకు ఆదాయం తగ్గిపోయింది. ఈ భూముల వేలం పాటల కార్యక్రమంలో నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరి చంద్రా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్, పోలీస్ సిబ్బంది దేవస్థానం అర్చకులు సిబ్బంది నాగరాజు గ్రామ పెద్దలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెచ్చరిక రెడ్ లైట్ ఉల్లంఘన ఆటోమేటిక్ ఫైన్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూ లు పట్టణ ప్రజలకు తెలపడం ఏమనగా కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ కలిగిన కూడలి నందు %=ాఎణ(=వస శ్రీఅస్త్రష్ట్ర జఱశీశ్రీ్ఫఱశీఅ ఎవ్వవ్ఱశీఅ%) సిస్టం అమల్లో ఉన్నది కావున ప్రజలు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి ట్రాఫిక్ సిగ్నల్స్ %యబఎజూ% చేసి వాహనం ముందుకు వెళ్లిన మరియు వ్యతిరేక దిశలో వాహనంలో నడిపిన ఎడల సదరు వాహనమునకు %=ాఎణ% కెమెరా ద్వారా ఆటోమేటిక్ గా చలానా వేయబడును, వాహనదారుడు పదేపదే ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలు అతిక్రమించిన యెడల సదరు వాహనమునకు నిబంధనలు అతిక్రమించిన ప్రతిసారి చలానా ఫైను రెట్టింపు అవుతుంది, వాహనం పైన ఉన్న చలానాలు సకాలంలో చెల్లించని యెడల వాహనము సీజ్ చేయబడును. కావున ప్రజలు విషయం గమనించి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ సిగ్నల్స్ మేరకు వాహనం నడిపి ప్రమాదాల నివారణకు సహకరించగలరని కర్నూల్ ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్ తెలపడం అయినది.

## ఈనెల 18న మండల సర్వసభ్య సమావేశం.



**రుద్రవరం.జూన్ 13 పల్లె వెలుగు :** ఈనెల 18వ తేదీన రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ 18 తేది ఉదయం 10- 30 నిమిషాలకు ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కావున ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు ,సర్పంచ్ లు, ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపిడివో తెలిపారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో విరూపాక్ష పీఠాధిపతి పూజలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో శ ృంగేరి విరూపాక్ష పీఠం ప్రస్తుత పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యా న ృసింహ భారతీ స్వామి పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆలయ అధికారులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## అత్యంత వైభవంగా శ్రీ శ్రీ గంగా భవాని దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలోని కుందూ నది ఒడ్డు నవెలసిన శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు నందవరం శ్రీనివాసులు, నందవరం సిహెచ్. సురేష్, తెల్లాకుల రామక ృష?,మంజీరా సీడ్స్ మద్దిలేటి లను ఆలయ కమిటీ సభ్యులు అందరూ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శ్రీ గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత పట్టు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు పాత్రికేయులతో మాట్లాడుతూ, శ్రీ గంగా భవాని అమ్మవారి దేవాలయం 16వ వార్షికోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించడం, పెద్ద సంఖ్యలో రజక సోదర, సోదరీ, యువకులు పాల్గొనడం రజకుల ఐక్యతకు శుభసూచికమని తెలిపారు. రానున్న రోజుల్లో మా వంతుగా గంగమ్మ ఆలయ అభివ ృద్ధికి క ృషిచేస్తామని తెలిపారు. ముఖ్యంగా మా రజక సామాజిక వర్గం సంక్షేమం, అభివ ృద్ధి చెందాలంటే,రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజకుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, రజకులకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కనీసం 5% శాతం కేటాయించాలని, జిల్లాలో ప్రతి నియోజక వర్గంలో రజక కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని స్థానిక న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ రాష్ట్ర ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసారు.

## బాధ్యతలు స్వీకరిస్తున్న అధికారులు,పశు వైద్యాధికారి చిన్నబాబు, ఏవో శ్రీనివాస్ రెడ్డిలు



**దొర్నిపాడు జూన్ 13 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్ర మైనదొర్నిపాడు పుశువైద్యశాల వైద్యాధికారిగా చిన్నబాబు అదేవిధంగా మండల అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా శ్రీనివాసరెడ్డిలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బనగానపల్లె మండలం టంగుటూరునుంచి పసువైద్యాధికారి గచిన్నబాబుబదిలీపై వచ్చారు. ఇన్నాళ్లుఇక్కడ ఇన్చార్జిగా క్రిష?కుమార్ విధులు నిర్వహించారు,ప్రస్తుతం రెగ్యులర్ డాక్టర్ రావడంతో పాడిపెంపకం దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఏవో శ్రీనివాస్ రెడ్డి** దొర్నిపాడు మండల కార్యాలయం నందు మండల పరిపాలన అధికారిగాశుక్రవారం శ్రీనివాసులు రెడ్డి విధుల్లో చేరారు. ఈయన కర్నూలుడ్వామా కార్యాలయంలో అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఎంపీడీవో సావిత్రితెలిపారు,అలాగే ఇక్కడ ఈఓపీఆర్డీగా పనిచేస్తున్న సులోచన పాములపాడుకు బదిలీ అయ్యారు ,ఈఓపీఆర్డీగా కొలిమిగుండ్ల మండలం నుంచి శివప్రసాద్ వస్తున్నట్లు సమాచారం ఈయన రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

## పెద్దమ్మ ఆశీస్సులతో మినరల్ వాటర్ కేంద్రం ప్రారంభం

### పెద్దమ్మ మినరల్ వాటర్ కేంద్రంను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ



దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో మూలపెద్దమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో నిర్మించిన పెద్దమ్మ మినరల్ కూల్ వాటర్ కేంద్రాన్ని మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ప్రారంభించారు, మినరల్ వాటర్ కేంద్ర ఏర్పాటు దాతల సహకారంతో నిర్మించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దాతలు,మాయలూరు బసిరెడ్డి జ్ఞాపకార్ధ ఆయన కుమారుడు విశ్వనాథ్ రెడ్డి రూ.లక్షభూమా వీరభద్రారెడ్డి రూ.20వేలు, ఎల్లాల జగదీశ్వరరెడ్డి. అంబటి చంద్రశేఖర్రెడ్డి, పందిర్ల వెంకటసుబ్బారెడ్డి. చిన్న వెంకటసుబ్బారెడ్డిబలపనూరు వేణుగోపాల్రెడ్డి, కేవీనాగిరెడ్డి. వేంపల్లె రమణమ్మలు కొక్కోరు రూ.10వేల చొప్పున, రామచంద్రారెడ్డి, సిద్ధం వెంకటసుబ్బారెడ్డిలు రూ.5వేల చొప్పున విరాళాలు అందజేశారు. అలాగే భూమా సందీప్ రెడ్డి, సంతోష్ రెడ్డిలు సుమారు 20,000 రూపాయలు విలువ చేసే 40 కూల్ వాటర్ క్యాన్లు, అదేవిధంగాడీసీ ప్రెసిడెంట్ బబ్బూరివెంకటస్వామి 20, రెడ్డెం రమేష్ రెడ్డిర10 క్యాన్ల చొప్పున అందజేశారు. విరాళాలు అందజేసిన వారందరిని పెద్దమ్మ ఆలయ కమిటీ సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ కర్నాటి క్రిషా?రెడ్డి గ్రామ సర్పంచ్ మిద్దె,బాలయ్యవాసు, జగదీశ్వర్ రెడ్డి,అంజి, వాసు,ప్రభయ్య ప్రసాదు శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు,

## వ్యవసాయ శాఖ అధికారిగా పవన్ కుమార్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 13:** బండి ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా పవన్ కుమార్ ను నియమిస్తూ వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పవన్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మండల వ్యవసాయ శాఖ అధికారిగా పంపిస్తున్న స్వాతి వెలుగోడు మండలానికి బదిలీ అయ్యారు.

# హజ్ యాత్రికుల తిరుగు ప్రయాణం ప్రారంభం








**-హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో దిగిన 49 మంది తొలి బృందం**
**-ప్రభుత్వ ఏర్పాట్ల పై సంతృప్తి**
**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

అమరావతి. జూన్ 13 . పల్లె వెలుగు హజ్ యాత్ర-2025కు బయలుదేరి వెళ్లిన యాత్రికులు తమ ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా ముగించుకొని తిరుగు ప్రయాణాల రాక ప్రారంభమైందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అమరావతిలో ప్రకటన విడుదల చేశారు. లిరాష్ట్రం నుండి బయలుదేరిన 1618 హజ్ యాత్రికులలో తొలివిడతగా శుక్రవారం (13.06.2025) 49 మంది యాత్రికులు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు సురక్షితంగా చేరుకున్నట్లు తెలిపారు. హజ్ యాత్రికులందరికీ

రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, పర్యవేక్షణ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హజ్ యాత్ర లో పవిత్ర మక్కా, మీనా, అరఫాత్, ముజ్ దలిఫా, మదీనా ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్స్పెక్టర్ లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, హాజీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. హజ్ యాత్రకు అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు హైదరాబాదు కు చేరుకున్న తొలి బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

## అందజేసిన దాత బసిరెడ్డి విశ్వనాథరెడ్డి



దొర్నిపాడు జూన్ 13 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో కొలువుదీరిన మూల పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు సంజామల మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బసిరెడ్డి విశ్వనాథరెడ్డివాటర్ ప్లాంట్ నిర్మాణానికిలక్ష రూపాయలు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారికి ముక్కులు తీర్చుకునేందుకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కొరకు ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్ నిర్మాణానికి మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి కృష్ణారెడ్డి గ్రామ పెద్ద ఉదాతల సహకారంతో వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసినట్లు వారు తెలిపారు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ గ్రామం ప్రజలతరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు


# విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించిన కార్మిక నాయకులు

**-కేంద్ర ప్రభుత్వం మృతిచెందాల కుటుంబాలను శతభ్రాతలను ఆదుకోవాలి**



(శ్రీశైలం. జూన్ 13 . (పల్లె వెలుగు ):శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం. డాక్టర్ వేణుగోపాల్ జంకె రామసుబ్బారెడ్డి గిల్లి వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ మృతుల కుటుంబానికి సంతాపం అని తెలియజేస్తూ అనంతరం ఎయిర్ ఇండియా ప్రమాద ఘటనలో విద్యార్థులు మృతి అహ్మదాబాద్‌లోని బీ.జే మెడికల్ కాలేజ్ హాస్టల్ మెస్‌పై విమానం కూలడంతో మెడికల్ విద్యార్థులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్ నుండి లండన్ కి వెళ్తున్న ఫ్లైట్ బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ పైన కుప్పకూలడంతో భోజనం చేస్తున్న 20 మంది విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్వహణ బాధ్యత అదని గ్రూప్ నిర్వహి స్తుంది. ఫ్లైట్ లో ఒక మాజీ ముఖ్యమంత్రి ఉన్నారు. విదేశీయులు, భారతీయులు, పని వాళ్లతో సిబ్బందితో కలిపి 230 ఉన్నారు మరి ఫ్లైట్ ఎలా పనిచేస్తుంది చెక్ చేయకుండానే పంపారా?. మృతి చెందిన కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు సగాఢ సానుభూతిని తెలియజేసి కేంద్ర ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలను శతభ్రాతలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారుఈ సంతాప సభలో. వీఆర్వో నాగచంద్రుడు శ్రీను. పారిశుద్ధ్య కార్మిక నాయకుడు పావయ్య. మహిళలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# చందలూరులో విద్యుత్ స్తంభాలపై మంటలు ఆందోళనలో గ్రామస్తులు.



రుద్రవరం.జూన్13 పల్లె వెలుగు : మండలంలోని చందలూరు గ్రామంలో విద్యుత్ స్తంభాలపై మంటలు మందుతూ ఉండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలపై మంటలు చెలరేగి ఇళ్లకు విద్యుత్ ప్రసరించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు. అలాగే సరఫరా కూడా ఆగిపోయింది. స్తంభాలపై మంటలు చాలాసేపు అలాగే మండి ఆరిపోయాయని గ్రామస్తులు తెలిపారు. ఈ సమాచారాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేసిన వారు చాలాసేపటి వరకు స్పందించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరా వల్ల గ్రామస్తులకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యులని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న పాత విద్యుత్ స్తంభాలు తీగలను మార్చకపోవడం వల్లే ఇలా ఎప్పుడు పడితే అప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే పాత స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసి గ్రామంలో ఇలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విమాన ప్రమాదం పై కోటేష్ ఉహా చిత్రం

## -చింతలపల్లె కోటేష్






నంద్యాల ప్రతినిధి. జూన్ 13 . (పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ గుజరాత్ లో జరిగిన విమాన ప్రమాదం పై స్పందించి ఒక ఉహా చిత్రాన్ని వాటర్ కలర్ పెయింటింగ్స్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం గుజరాత్ రాష్ట్రం లోని అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్లేందుకు బయలు దేరిన విమానం 59 సెకన్ల లో ఎయిర్ పోర్ట్ సమీపంలో మెడికల్ కాలేజీ హాస్టల్ పై కూలడం తో విమానం లో వున్నవారు 240 మంది మరణించారు. విమానం పడిన మెడికల్ కాలేజీ హాస్టల్ లో 50 మంది మరణించారు. విమానం పడిన చోట ఉవ్వెత్తున మంటలు ఎగసి పడ్డాయి. ఆ ప్రాంత మంత దట్టమైన పొగతో నిండి వుంది. అంతవరకు ఆనందంగా వున్నా వారు కొన్ని క్షణాలలోనే అగ్నికి ఆహుతి అయ్యారు. ఈ దురిటన చాలా చాలా బాధాకరం. అందరి జీవితాలు చిన్నా భిన్నం అయ్యాయి. ఎన్నో ఆశలతో బయలు దేరిన మన సాటి మనుషులు మరణించారు. మరణించిన వారిలో గుజరాత్ మాజీ సి. ఎం. విజయ్ రూపానీ కూడా వున్నారు. నేను వేసిన ఈ చిత్రంలో విమాన ప్రమాదంలో ఎగిసిన మంటల్లో భయాందోళనతో ఆర్తనాధలతో మంటల్లో మరణించిన వారు, గుర్తు పట్టలేని మృతదేహాలు, తెగిన శరీర భాగాలు, రక్తపు మాంసపు ముద్దలు, ఇంతమందికి చావుకు కారణమైన బోయింగ్ విమానం ఇలా ఎన్నో చిత్రంలో చూపించారు. మరణించిన వారికి నా కన్నీటి చిత్ర నివాళులు. మాటలకందని విషాదం. మనసు కలచి వేసిన ఈ దురిటన. ఇలాంటి దురిటనలు ఎప్పుడు జరగకూడదని కోరుకుంటున్నాను. మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాను. ఇకనైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

# ప్రజలకు మరింత చేరువగా న్యాయ సేవలు

**-కేంద్రం నుండి నిధులు రాబట్టేందుకు కృషి**
**-మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ**
**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

అమరావతి. జూన్ 13 . పల్లె వెలుగు ): రాష్ట్రంలో న్యాయశాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలోని న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, ముఖ్య అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతన కోర్టుల భవనాలకు, గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఆయా ప్రాంతాలలోని న్యాయవాదుల సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరుల నుండి వినతులు వస్తున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో అవసరాలు, డిమాండ్లను బట్టి నూతన నిర్మాణాల ప్రతిపాదనలను సిద్ధం చేసి కేంద్ర న్యాయ శాఖకు నివేదించి నిధులు రాబట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని న్యాయశాఖ కార్యదర్శికి మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలో గ్రామ న్యాయాలయాలను ప్రారంభించేందుకు న్యాయశాఖ తరఫున అన్ని చర్యలు చేపట్టి, ఆర్థిక శాఖకు నివేదించి సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల పనితీరును మెరుగుపరిచేందుకు, అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు, ఇందుకు అవసరమయ్యే నిధులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఈ- కోర్టులను ఏర్పాటు చేసే ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా హైకోర్టు కు నివేదించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని న్యాయశాఖ అధికారులకు మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. ప్రజలు న్యాయవ్యవస్థ సేవలను మరింత సునాయసంగా పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా న్యాయ,చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలు, సదస్సులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరం ఉన్న అర్హులందరికీ లీగల్ ఎయిడ్ సమకూర్చడానికి కృషి చేయాలని న్యాయశాఖ అధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశించారు



# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట



**నగరపాలక మేయర్ బి.వై. రామయ్య**
**27 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం**
**రూ.7.42 కోట్లతో అభివృద్ధి పనుల ఖర్చు గ్రీన్ సిగ్నల్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు, అధికారులు హాజరయ్యారు. మొత్తం 27 తీర్మానాలు, రూ.7.42 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు జుబేర్, యూనూస్, విక్రంసింహా రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ మండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాల్లో ముఖ్యమైనవి:**


1. నగరంలో ప్రధాన కూడళ్లలో వార్నింగ్ సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయుటకు రూ.49.00 లక్షలతో సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు తీసుకున్న ముందస్తు అనుమతి పొందిన అంశమును ధృవీకరించారు.

2. దిగువ శ్రేణి సహాయకుల తుది సీనియారిటీ జాబితా ప్రకారం సబ్ ఆర్డినేట్ సర్వీసు రూల్స్ మేరకు అర్హత గల యం.డి.ఫరూఖ్, అహ్మద్, టి.శ్రీనివాసులు, ఎ.సుహైల్ అహ్మద్‌లను ఎగువ శ్రేణి సహాయకులుగా పదోన్నతి కల్పించేందు ఆమోదం తెలిపారు. 3. 4వ వార్డ్ కుమ్మరి వీధి నందు మేజర్ డ్రైన్ నిర్మాణానికి రూ.33.00 లక్షలు కేటాయింపు. 4. 7వ వార్డు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరు. 5. 8వ వార్డు పెద్దపడఖాన రూ.22 లక్షలతో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి ఆమోదం. 6. 12వ వార్డు అబ్బాస్ కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ కాలువ, వడ్డేరి సంఘం కార్యాలయం వద్ద సిసి రహదారి నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయింపు. 7. 44వ వార్డు బాలాజీ బ్యాంగిల్స్ నందు రూ.17 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఆమోదం. 8. 44వ వార్డులో మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు నందు రూ.24 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 9. 48వ వార్డు యస్.వి.ఆర్. హోటల్ వద్ద రూ.30.60 లక్షలతో బిటి రోడ్డ నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు. 10. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.37.60 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 11. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.19.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణం. 12. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నందు సిసి రహదారి నిర్మాణానికి రూ.46 లక్షలు కేటాయింపు. 13. 52వ వార్డు సాయిబాబా సంజీవయ్య నగర్ నందు రూ.36.80 లక్షలతో సిసి రహదారి నిర్మాణకు ఆమోదం తెలిపారు. 14. 28వ వార్డు బి.ఆర్. రెడ్డి కాలనీ నందు పందిపడు ప్రాంతం నందు రూ.49.80 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 15. 35వ వార్డు ఉమా మహేశ్వర నగర్ నందు డబ్ల్యు.బి.యం. రహదారి నిర్మాణానికి రూ.42.00 లక్షలు కేటాయింపు. 16. 35వ వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు రూ.25 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 17. 40వ వార్డు బాలాజీ నగర్ నందు రూ.34 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 18. 1619 వీధి కుక్కలను పట్టి వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి ఆంటిరాబిస్ వ్యాక్సినేషన్ వేసి కుక్కల పునరుత్పత్తి కాకుండా నవోదయ వెట్ సొసైటీకు నిర్ణయించిన రేటు ప్రకారం అగు ఖర్చు రూ.24.29



లక్షలను చెల్లించుటకు ఆమోదం. 19. నగర పాలక సంస్థకు చెందిన మార్కెట్లు, పార్కింగ్ స్థలాలను 2025 -2026 ఒక సంవత్సరమునకు గాను రోజు వారి ఫీజులు వసూలు చేయు హక్కును లీజుకు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. 20. ఇండోర్ స్టేడియం, క్రికెట్ %ఓ% టెన్నిస్ కోర్టు, స్కేటింగ్ కోర్టులకు సంబంధించి లీజుదారుల లీజు హక్కును రద్దు పరుస్తూ లీజుదారులు చెల్లించవలసిన బకాయిలను రెంట్ రికవరీ యాక్ట్ ద్వారా వారి నుండి వసూలు చేయుటకు తగు చర్యలు తీసుకొనుచు మరియు తిరిగి వాటిని ఇతరులకు బహిరంగ వేలం ద్వారా లీజు నిర్వహణ బాధ్యతల హక్కును కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు. 21. బటిస కంపెనీకి ఎదురుగా క్రిష్ణా నగర్ ఫ్లై ఓవర్ దగ్గర ఉన్న వెండర్ జోన్‌ను స్థానిక కార్పొరేటర్ అభ్యర్థన మేరకు ప్రస్తుత లీజుదారుడికే మరో 3 సంవత్సరములు కాలమునకు కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు. 22. 19వ వార్డు మదర్ ల్యాండ్ నందు రూ.49.50 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 23. 20వ వార్డు సరస్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రూ.35 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 24. 20వ వార్డు వాసవి నగర్ పైపులైన్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయింపు. 25. రాజ్‌విహార్ సమీపంలోని సుంకులమ్మ ఆలయం నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు హంద్రీ తీరాన ఒడ్డును పటిష్టం చేసేందుకు రూ.50 లక్షలు మంజూరు చేశారు.

# గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 13 ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ హౌసింగ్ బోర్డు కాలనీ నుండి బైపాస్ కి వెళ్లే దారిలో గల టి రా మామ వెనక గల ప్లాట్ లలో గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య... పూర్తి వివరాలు తెలియ రావలసి ఉంది...

# సీఎం ని కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు



పల్లె వెలుగు న్యూస్ (అమనగల్లు): రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్త మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీ కృష్ణ, రాజేష్ రెడ్డి కూడా ఉన్నారు. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించిన నేపథ్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు పలువురు ఆ సామాజికవర్గ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నీ శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫీజుల దోపిడీని అరికట్టాలి

**విద్యార్థులకు క్రీడా మైదానం సౌకర్యం కల్పించాలి**

కడప ఇన్చార్జి పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 13 కార్పొరేట్ భాష్యం పాఠశాల ఎదుట పిడియస్ యు ఆధ్వర్యంలో ఆందోళన జిల్లాలో ఉన్న కార్పొరేట్ భాష్యం పాఠశాలల విద్యార్థులకు కనీస సౌకర్యాలు అయిన మరుగుదొడ్లు క్రీడా మైదానం కల్పించడం లేదని ఫీజులు దోపిడీ పేరుతో విద్యార్థులును వారి తల్లిదండ్రులు మోసం చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరుతూ శుక్రవారం పిడిఎస్ యు ఆధ్వర్యంలో కడప నగరంలో ఐటిఐ సర్కిల్ ప్రాంతంలో వున్నా కార్పొరేట్ భాష్యం పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందరరేగా

పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. కడప నగర పరిధిలో ఉన్న కార్పొరేట్ భాష్యం పాఠశాలలు రెండు బ్రాంచ్ లు కొనసాగుతున్నాయని పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా అర్హత పరీక్ష విద్యార్థులకు పెడుతున్నారని,పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ పేరుతో దోపిడీకి గురి చేస్తూ విద్యార్థులను వాళ్ళ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, కనీసం విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు,క్రీడా మైదానం అసలు లేదని ఆరోపించారు. కావున విద్యాశాఖ అధికారులు స్పందించి విచారణ జరిపి కార్పొరేట్ భాష్యం పాఠశాలలను ఆకస్మిక చేసి ఫీజులు దోపిడీని అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా,నగరనాయకులు మహేష్, వంశీరెడ్డి, ముబారక్ భాషా, భాస్కర్, రమణ, నవీన్, కిషోర్, సుబ్రహ్మణ్యం, కార్తీక్, రామాంజులు, నాగేంద్ర, సికిందర్ తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్ జి ఎం కళాశాల నందు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు .

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా .



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు నేడు ఆర్ జి ఎం కళాశాల నందు నంద్యాల రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాఠశాలలు మరియు కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలను తరలించే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాల గురించి వివరించడం జరిగింది. మెరుగైన భద్రత మరియు పర్యవేక్షణ కోసం అన్ని విద్యా సంస్థ బస్సులలో సి సి టీవీ లు మరియు డాష్ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయడం వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించి స్పష్టత ఇవ్వబడింది. విద్యార్థుల రవాణా చేయు సమయంలో సమయ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మరియు అతివేగం మరియు రద్దీని నివారించాలని డ్రైవర్లకు సూచించబడింది.అలాగే బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పర్మిట్, ఫిట్‌నెస్, పొల్యూషన్ లాంటి ధృవీకరణ పత్రాలను అప్డేట్ చేసుకోవాలి అని సూచించారు. డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి కాలక్రమేణా వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం, అలాగే డ్రైవింగ్‌కు అనుమతించబడిన వయస్సు పరిమితిని ఖచ్చితంగా పాటించాలన్న సూచనలు చేశారు. ఈ కార్యక్రమం నందు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించడం అవగాహన కల్పించడం, విద్యార్థుల రోజువారీ ప్రయాణంలో భద్రత మరియు శ్రేయస్సును లక్ష్యంగా పెట్టుకోవాలని డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఐశ్వర్య రెడ్డి గారు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదు





**సాక్షి టీవీలో డిబేట్‌లను బహిష్కరించాలి**

**టీడీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన తెలుగు మహిళలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ల్ల రాష్ట్ర మహిళలపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు మండిపడ్డారు. నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట సర్కిల్ లో మహిళలు నిరసన తెలిపారు. సాక్షి టీవీలో డిబేట్‌లను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానెల్‌లో అసభ్యకరంగా మాట్లాడిన విషయంపై జగన్ ఇంతవరకు ఖండించలేదన్నారు. సాక్షి ఛానెల్‌లో నిర్వహించిన అసహ్యకరమైన డిబెట్‌ను సుప్రీంకోర్టు సమర్ధించలేదన్నారు. కొమ్మినేనికి బెయిల్ వచ్చిందని సంబరపడిపోతున్నారని, అయితే సుప్రీంకోర్టు ఎక్కడా కొమ్మినేని శ్రీనివాసరావు తప్పు చేయలేదని చెప్పలేదని పేర్కొన్నారు. వేలాది మంది ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి ఆ వ్యాఖ్యను తప్పుబడుతుంటే.. జగన్ మాత్రం మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. కొమ్మినేనికి సుప్రీంకోర్టు ఇచ్చింది కండిషన్ బెయిల్ మాత్రమే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం రాష్ట్ర మహిళల పట్ల అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన వారికే మద్దతు పలుకుతునారన్నారు. మహిళలంటే జగన్‌కు చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఈ అహంకార దోరణిని గమనిస్తున్నారని చెప్పారు. జగన్ ఇప్పటికైనా మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలను రోడ్డుపై పోసి నిప్పు పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమణమ్మ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు మారుతి శర్మ, మహిళ నేతలు శాంతమ్మ, రాధమ్మ, రేష్మ , ఆయాత్, జనసేన నాయకురాలు అనిత, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, టిడిపి బూత్ ఇంచార్జీలు, పాల్గొన్నారు.



# ఉపాధిపనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

**అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు**

**గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏపీడీ సాంబశివారావు**



దొర్నిపాడు జూన్ 13 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని అదేవిధంగాఉపాధిహామీ పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవనికూలీల ఏపీడీ సాంబశివారావు ఉపాధిహామి సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని రామచంద్రాపురంగ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన ఫిర్యాదు నిమిత్తం ఆయన విచారణకు వచ్చినట్లు ఏపీవో అనీఫా తెలిపారు ఈసందరరేగా వారు గ్రామస్తులతో ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవకతవకులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆయన ఉపాధి హామి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పెండింగ్ వేతనాలు త్వరలోనే జమ చేస్తారన్నారు. కూలీలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం హనీఫా టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు రైతులు రైతు కూలీలుతదితరులు పాల్గొన్నారు

# అటవీ సంపదను కొల్లగొడుతున్నారు..!



**ప్రతినిత్యం పాలేరు వాగులో ఇసుక రవాణా..!**

**విధులకు స్వస్తి పలికిన అటవీ శాఖ అధికారుల..?**

మహానంది పల్లె వెలుగు మహానంది సమీపంలోని అడవి ప్రాంతం నుంచి అక్రమంగా అటవీ సంపదను కొల్లగొట్టి తరలిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు. నల్లమల అడవి ప్రాంతంలోని మోటు వద్ద బిల్లుడు చెట్లు, వెదురును యదేచ్ఛగా నరుకుతూ, ఎద్దుల బండ్లు, బొలెరో వాహనాల్లో అక్రమ తరలిస్తున్నారన్నారు. పెద్దరంపాలతో విలువైన చెట్ల దుండగులను కోసి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాతావరణం కలుషితం కాకుండా మానావళిని కాపాడుతున్న పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తున్నారు.అటవీ సంపద అక్రమ వ్యాపారులకు మహానంది రాజా మార్గం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేనిపక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇంటి దొంగలే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది.ఇంటి దొంగలే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఫారం సమీపంలోని పాలేరు వాగులో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. పాలేరు వాగు నుంచి ఇసుక తరలిస్తూ, వాగు ఆనవాళ్లు లేకుండా ఇసుకను తోడేస్తున్నారని తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది ఇందులో కీలక పాత్ర పోషిస్తూ, చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే, కనీసం స్పందించని స్థితిలో అటవీ శాఖ అధికారులు ఉన్నారని, ప్రజలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై, స్పందించకుంటే వాగు కనుమరుగు అయిపోయి, భూగర్భ జలాలు అడుగంటి, జీవకోటికి నీరు దొరకని పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం పొంచి ఉంది.అదేవిధంగా బగ్గి రోడ్డు సమీపాన ఓ ప్రైవేటు పొలంలో ఆకర్షణీయంగా కనపడడానికి నిర్మాణంలో భాగంగా, రాళ్ల గోడకు పాలేరు వాగు నుండి చిన్నచిన్న గుండ్రాళ్ళను తరలిస్తున్నారని తెలిపారు.అటవీ సంపద దోపిడీకి కాకుండా చూడాల్సిన బాధ్యత అటవీ శాఖపై ఉంది. ఆ శాఖ అధికారులు ఏనాడూ ఈ బాధ్యతను నిర్వహించిన దాఖలాలు కనిపించవు. కేసులు నమోదు చేస్తున్నారో లేదో కానీ, నిత్యం అటవీ సంపదైన బిల్లుడు కర్రలు, వెదరు, ఇసుక, గుండ్రాళ్లు యథేఛగా తరలిపోతున్నాయి. ఇప్పటికైనా మహానంది అటవి శాఖ అధికారులు



అక్రమార్కులకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది. అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా తరలిపోతున్న అటవీ సంపదలను అడ్డుకట్ట వేయాలని ప్రకృతి ప్రేమికులు, ప్రజలు కోరుతున్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. ఉద్యోగుల కరవు భత్యాన్ని (డీఏ) 3.64 శాతం పెంచుతూ ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన ఈ డీఏ 2023 జనవరి 1వ తేదీ నుంచే వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కొంతకాలంగా డీఏ పెంపు కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుంది. తాజాగా పెంచిన 3.64 శాతం డీఏతో ఉద్యోగుల మూల వేతనంపై అదనపు భత్యం కలవనుంది.

# పెద్ద కొట్టాల గ్రామంలో ఫరూక్ గారు గెలిచి ఏడాది తిరగకముందే కోటి రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం - ఎన్ఎండి ఫిరోజ్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండల పరిధిలోని స్థానిక పెద్ద కొట్టాల గ్రామంలో నంద్యాల మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గా పబ్బతి రవి కుమార్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందరరేగా ఏర్పాటు చేసిన జనసేన నాయకుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి జనసేన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు నంద్యాల మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి రవికుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిస్వార్థంగా జనసేన కార్యకర్తలు తమ సాయశక్తుల కష్టపడి నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఎన్ఎండి ఫరూక్ సహకారంతో తమ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎంతో పోటీ ఉన్న ప్రతిష్టాత్మకమైన మార్కెట్ యార్డు డైరెక్టర్ పదవి తమ సామాజిక వర్గంలో ఏ ఒక్కరికి ఇంతా మంచి పదవి లభించలేదని మొదటిసారిగా జనసేన నాయకుడిగా తనకు మార్కెట్ యార్డు డైరెక్టర్ గా ఎన్నుకోవడంతో పాటు తగిన గుర్తింపుతో పాటు గౌరవాన్ని అదనంగా అందజేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి మరియు ఎన్ఎండి ఫిరోజ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో జనసేన నాయకుల కార్యకర్తల కష్టం మరువలేనిదని, రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గెలుపు కోసం నిస్వార్థంగా అహర్నిశలు కష్టపడిన జనసేన కార్యకర్తలకు తన గుండెల్లో ఎప్పటికి చోటు ఉంటుందన్నారు. జనసేన నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం తప్పక అందిస్తామని వారికీ ఏ సహాయం కావాలన్న ఒక సోదరుడిలా నిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా పెద్ద కొట్టాల గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎండి ఫరూక్ గెలిచి ఏడాది తిరగక ముందే దాదాపు కోటి రూపాయల నిధులతో పెద్ద కొట్టాల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు యువకుడు, నిజాయితీ గల నాయకుడు పబ్బతి రవి కుమార్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందరరేగా రైతుల కష్టాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్, జనసేన నాయకులు సందీప్, మహేష్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విమాన ప్రమాదంలో చనిపోయిన వారికి జిల్లా కాంగ్రెస్ కొవ్వొత్తులతో నివాళి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అహ్మదాబాద్ సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారికి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కొవ్వొత్తులతో నివాళు లర్పించినది. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ముందుగల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాద సంఘటనలో చనిపోయిన వారికి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కొవ్వొత్తులతో నివాళులర్పించినది. అనంతరం జిలాని భాష మాట్లాడుతూ అహ్మదాబాద్‌లో టేక్ ఆఫ్ అయిన రెండు నిమిషాలలోనే ఘటన జరగడం చాలా దురద ృష్ట కరమైనదని విద్యార్థుల హాస్టల్ మీద పడటం మెడికల్ విద్యార్థులు మరియు విమానంలో ఉన్న ప్రయాణికులు చనిపోవడం మధ్యాహ్న సమయం కావడం వల్ల భోజనాలు చేస్తున్న సమయంలో 65 మంది మెడికల్ విద్యార్థులు చనిపోవడం చాలా దురద ృష్టకరమైన విషయమని దీనిపైన విచారణ జరిపించాలని విమానంలో ఉన్న ఒకరు తప్ప 265 మంది చనిపోవడం కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని ఈ సంఘటన పైన వెంటనే విచారణ జరిపించి ఈ సంఘటనకు కారణమైన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా చర్యలు తీసుకోవాలని దీనిపైన ప్రధాన మంత్రి వెంటనే స్పందించి చిత్తశుద్ధి ఉంటే పదవికి రాజీనామా చేయాలని హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఇలాంటి సంఘటనల వల్ల ప్రజలలో నమ్మకం సన్నగిల్లుతుందని కాంగ్రెస్ పార్టీ వెంటనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఇలాంటి సంఘటనలు జరగవని మేము భావిస్తున్నామని జిలాని భాష తెలియజేశారు. ముందుగా నాయకులు కార్యకర్తలు మహాత్మా గాంధీ విగ్రహం ముందు ప్రమాదంలో చనిపోయిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాక ృష?,




కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాద్రి పాషా, జిల్లా మహిళా కాంగ్రెస్ వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు కోసిగి జిలాని, రియాజుద్దీన్, రాఘవేందర్ రెడ్డి, మాలిక్ భాష, బి సుబ్రహ్మణ్యం, షేక్ సలీం, ఎం శివానంద్, డబ్ల్యూ సత్యరాజు, ఐఎన్టియుసి రేపల్లె ప్రతాప్, షేక్ షబ్బీర్ మొదలగు వారు పాల్గొన్నారు

## మాజీ ఎంపిపి అనుమంతమ్మ మృతి నివాళులు అర్పించిన పలువురు నేతలు




**నందవరం పల్లె వెలుగు జూన్ 13** నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ తల్లీ తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపిపి ఈడిగ అనుమంతమ్మ(95) శుక్రవారం మ ృతి చెందారు.మాజీ ఎంపిపి అనుమంతమ్మ మ ృతి తెలుసుకున్న ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి ఈరన్న గౌడ్ కి ఫోన్ చేసి పరామర్శించారు.అలాగే జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి తమ్ముడు శ్రీనివాస రెడ్డి,గద్వాల్ మునిసిపల్ చైర్మన్ శ్రీధర్ గౌడ్,తెలుగుదేశం నాయకులు బి.చంద్రశేఖర్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయి,నాగరాజు గౌడ్,కన్వీనర్ చిన్న రాముడు,ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి,వైసిపి నాయకులు గడ్డం నారాయణ రెడ్డి సోమల గూడూరు వెంకటరామిరెడ్డి,గురురాజ్ దేశాయి,మాచపురం కాసీం వలి,రైస్ మిల్ నారాయణ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి,రామదాస్ గౌడ్,మిటాయి నరసింహులు,ధర్మపురం గోపాల్,జగ్గపురం చిన్న ఈరన్న,కలుగొట్ల కొండన్న గౌడ్,రామక ృష? రెడ్డి,జబ్బార్,హాలహర్వి దావీదు,తదితరులు సంతాపం తెలిపారు.

## తిరుపాడు గ్రామములో రీసర్వే పై గ్రామసభ.



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల తిరుపాడు గ్రామంలో రైతులకు పొలాలకు సంబంధించిన కొలతలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన గడివేముల మండల తాసిల్దార్ వెంకటరమణ . రైతులందరికి రీసర్వే నందు వచ్చిన భూ విస్తీర?ము 9(2) నోటీసు నందు కనపర్చడమైనదని సదరు వివరములు రైతులకు సంబంధించిన వారి యొక్క రి సర్వేకు సంబంధించిన అవకతకు ఉంటే సరి చూసుకోవలసిందిగా ఈ గ్రామ సభ ద్వారా రైతులకు బహిరంగంగా తెలియజేశారు .ఈ కార్యక్రమములో రీసర్వేర్, ఉప తహసీల్దార్ హరిక ృష?, వి ఆర్ ఓ, సర్వేయర్ మరియు రైతులు పాల్గొనడమైనది.

## బుట్టా ఫౌండేషన్ మధ్యాహ్నన భోజన కార్యక్రమం ఆరవ రోజు విజయవంతం,,,,



**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూన్ 13** డీఎస్సి పరీక్షల కోసం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ఎమ్మిగనూరు పట్టణానికి వస్తున్న అభ్యర్థుల కోసం బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భోజన కార్యక్రమం ఈరోజు ఆరవ రోజుకు చేరింది. ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు కార్యాలయం వద్ద ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోంది. ఈ సందరరేగా ముఖ్య అతిథులుగా జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, 18వ వార్డ్ ఇంచార్జ్ సోమేశ్, 2వ వార్డ్ నేత చంద్రశేఖర్ హాజరై, అభ్యర్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం బుట్టా ఫౌండేషన్ చేస్తున్న ఈ మంచి ప్రయత్నం ఎంతో అభినందనీయం అని వారు ప్రశంసించారు. "మీరు సంకోచం లేకుండా వచ్చి భోజనం చేయండి. ఇది మీ విజయం కోసం చేస్తున్న సేవ" అని అభ్యర్థులను ఉద్దేశించి వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల శ్రీనివాస్ రెడ్డి, పామయ్య,కటికే నభి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి రెవెన్యూ సదస్సు తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 13 పల్లె వెలుగు ప్రతినిధి**: అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ శుక్రవారం గణపురం మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన "భూ భారతి – రెవెన్యూ సదస్సు" ను తనిఖీ చేశారు.ఈ సందరరేగా గ్రామస్థులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, రెవెన్యూ శాఖ అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ భారతి రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ద్వారా ప్రజలకు భూ సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిశీలించి రిజిష్టర్ లో నమోదులు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసంతో ఫకీర్‌గడ్డ పాఠశాలలో పండుగ వాతావరణం

### -ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాజేందర్.




**భూపాలపల్లి జూన్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని ఫకీర్‌గడ్డ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం. ఉత్సాహభరితంగా,పండుగ వాతావరణంలో నిర్వహించారు. చిన్నారుల తొలి అక్షరాల సాగరంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ఎం.రాజేందర్ హాజరయ్యారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో పోటీ పరీక్షల్లో ఉత్తీరు?లైన అర్హత కలిగిన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారన్న విషయం ప్రతి తల్లి తండ్రి గుర్తించాలి. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పౌష్టిక మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులకు అన్ని రకాల వసతులు ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం ఉపయోగించుకోవాలి,అని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులు అక్షరాభ్యాసంలో పాల్గొని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సీఎంఓ రమేష్,ఏఎంఓ కాగిత లక్ష్మణ్,ప్రధానోపాధ్యాయులు మౌనిక, ఉపాధ్యాయులు ప్రేమలత,ఏఎపీసీ చైర్మన్ మేఘన,అంగన్వాడీ టీచర్ ప్రమీల,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సన్న బియ్యం పథకం పేద విద్యార్థులకు వరం:

### మెరుగైన భోదన - నాణ్యమైన భోజనం:చైర్మన్ తహేర



**శిరివెళ్ళ :** – పల్లె వెలుగు ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నేటి విద్యా సంవత్సరం నుండి సన్న బియ్యం అమలు అమలవుతున్నట్లు శిరివెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ తహేర పేర్కొన్నారు.ల్ల ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అయ్యే మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభం అయినప్పటి నుండి అమలు చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని చైర్మన్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ఒకవైపు మెరుగైన బోధన, మరోవైపు నాణ్యమైన భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సన్న బియ్యం పథకం చేపడుతోదన్నారు. .గతంలో మధ్యాహ్న భోజన పథకానికి రేషన్ దుకాణాల నుంచి బియ్యాన్ని పంపించేవారని. అయితే వైసీపీ ప్రభుత్వం నాణ్యమైన బియ్యం అందించడంలో విఫలమైందని జనసేన పార్టీ నాయకులు ఇబ్రహీం ఖాన్, పెసరాయి చాంద్ భాషా పేర్కొన్నారు. దీంతో ఎంతోమంది విద్యార్థులు భోజనాన్ని తినలేకపోయేవారని ఈ సమస్యను పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం పోషక విలువలతో కూడిన సన్న బియ్యాన్ని పంపిణీ చేసిందన్నారు. విద్యార్థులు రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు సన్న బియ్యం సరఫరా చేయాలని భావించి ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం నుండే విద్యార్థిని విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న పథకం అమలవుతున్నట్టు చైర్మన్ తెహర పేర్కొన్నారు.

## ఉచిత పుస్తకాలు కిట్లను పంపిణీ చేసిన మండల కన్వీనర్ సత్యనారాయణరెడ్డి విద్యా కమిటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి.

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల.** నంద్యాల జిల్లా గడివేముల మండలం ఆదర్శ పాఠశాలలో వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు ప్రారంభమైన సందరరేగాపుస్తకాలను విద్యాశాఖ అధికారులు శుక్రవారం పంపిణీ చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు కిట్లను అందజేసినట్లు మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, స్కూల్ ఉపాధ్యాయులు ఉచిత పుస్తకాలు బెల్టు షూ లతో కూడిన కిట్లను విద్యార్థులకు అందజేశరు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పాఠశాల బయట ఉన్న విద్యార్థులను వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం పాఠశాలకు పంపిణీ చేసిన సత్వరమే అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు పాఠశాల పునః ప్రారంభం రోజున విద్యా కిట్లు అందుకోవడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పేదింటి బిడ్డకు మేనమామైన వేళ...

### – కార్యకర్త పుత్రికల కర్ణవేదనంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట దంపతులు



**భూపాలపల్లి జూన్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** సాధారణంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఆదుకుంటాం...అండగా ఉంటామని చెబుతుంటారు. ఓట్లు..ఎన్నికల అయిపోయి అధికారంలోకి వచ్చినా రాకపోయినా మళ్ళీ ఆ పేదింటి వైపు కానీ కార్యకర్తల వైపు కానీ కన్నెత్తి చూడరు....ఇక నమ్ముకున్న కార్యకర్తలైతే తమ గోడు చెప్పుకోవడం తప్ప కనీసం వారి అవసరాలు తీర్చరు...ఇది నేటి సమాజంలో జరుగుతూనే ఉంది..కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోంది. ఓ మాజీ ఎమ్మెల్యే తన పార్టీ కార్యకర్త పుత్రిక కర?వేదన కార్యక్రమంలో మేనమామ స్థానంలో కూర్చుండి వేడుకను పూర్తి చేశారు. మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన జర్పుల ప్రమీల విజేందర్ దంపతుల కుమార్తెలు రాజేశ్వరీ, స్వర?లతల కర?వేదన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ ఇద్దరు చిన్నారులకు మేనమామలా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్%--%శైలజ దంపతులు ముందుండి కర?వేదన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఎక్కడైనా ఒక రాజకీయ నాయకుడు తన కార్యకర్త ఇంట్లో జరిగే వేడుకలకు వీఐపీల వచ్చి వెళ్తుంటారే కానీ ఆ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉండి ఆ ఇంటిలో ఒక స్థానాన్ని తీసుకుని ముందుకు నడిపించడం ఎక్కడా చూడలేదని, ఇది మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతుల గొప్పతనమంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.



## విమాన ప్రమాదం: భార్య చివరి కోరిక తీర్చడానికి భారత్‌కు వచ్చి, తిరిగి వెళుతుండగా...!

అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌లోని గాట్విక్ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం 171 టేకాఫ్ అయిన 32 సెకన్లలోనే కుప్పకూలింది. ఈ దురెటనలో విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 10 మంది సిబ్బంది, ఇద్దరు పైలట్లు ఉన్నారు. విమానం గాల్లోకి లేచిన తర్వాత కేవలం 672 అడుగుల ఎత్తుకు మాత్రమే చేరుకోగలిగిందని, ఆ తర్వాత అదుపుతప్పి ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని మేఘానీ నగర్‌లోని బీజే మెడికల్ కాలేజ్ కాంప్లెక్స్‌లోని ఒక భవనంపై కూలిపోయిందని అధికారులు తెలిపారు.

# జిల్లాలో మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలి.





**మత్స్యకారులకు తెప్పలు, వలల పంపిణీ.**

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 13 (పల్లె వెలుగు న్యూస్**)జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో యు ఎస్ టి, నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావుపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25 తెప్పలు చేపలు పట్టే వలలు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , గ్రంథాలయ సంస్థ జిల్లాలో మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలి.

**మత్స్యకారులకు తెప్పలు, వలల పంపిణీ.**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి చైర్మన్ రవి చందర్. లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్యకారులకు నిర్మాణ్ సంస్థ వారు తెప్పలు , వలలు అందించడం చాలా అభినందిందనీయం అని నిర్మాణ్ సంస్థ వారికి అభినందించారు. జీవంతరావు పల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నుకుని ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ములుగు మున్సిపాలిటీ లో కలవడం గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృద్ధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని అందరూ ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని అశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ తమ గ్రామానికి కావలసిన ప్రతి పథకాన్ని అమలు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి వర్యులు సీతక్కకి మా గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్ననని సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## 11 ఏళ్ల మోడీ పాలనలో దేశం అభివృద్ధి

### బిజెపి మండల అధ్యక్షుడు కురిమిద్దె యాదగిరి



**వెల్దండ,జూన్,14(పల్లెవెలుగు న్యూస్)** మోదీ 11 ఏళ్ల పాలనలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని వెల్దండ బిజెపి ఇన్చార్జి రామచంద్ర రెడ్డి అన్నారు,శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రకృతి గార్డెన్లో సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన దేశానికి కొత్త దిక్సూచి చూపించిందని, అభివృద్ధి,పారదర్శకత, సంక్షేమం అనే మూడు మూల స్తంభాలపై దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మోడీ నాయకత్వం నిరుపితమైందన్నారు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్ష లాభాలు ఎలా కలుగుతున్నాయో వివరిస్తూ,యువత రైతులకు మహిళలకు, చిన్న వ్యాపారులకు ఉన్న అవకాశాలను ప్రస్తావించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజు రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శ్రీనివాస చారి,కేశమోని జంగయ్య పాల్గొన్నారు

## తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి



**భూపాలపల్లి జూన్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన రేగొండ మండలం జూబ్లీ నగర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జూబ్లీ నగర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాళ్లపల్లి రాములు రోజు మాదిరిగానే శుక్రవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కి కళ్ళు తీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**వరంగల్ తూర్పు జూన్ 13 పల్లె వెలుగు:** నియోజకవర్గంలోని 39వ డివిజన్ లోని శాఖరాసికుంటా, విద్యా నగర్లో సిసి రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని కొండా మురళి తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి లో తీసుకెళ్తున్నారని గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కొండా మురళీ తెలియజేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ జూన్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విద్యా శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంతో రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని చెప్పారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని, డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు. సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ):** కడ్తాల్ మండలం గడ్డమీద తండా కు చెందిన జర్పుల దేవా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కడ్తాల్ మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి వీరు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం దేవా కుటుంబ సభ్యులకు రూ.5,000/- ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ తరపున దేవా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట గడ్డమీద తండా, గాన్గుమర్ల తాండ మాజీ ఉపసర్పంచ్ లు రమణ, పాండు నాయక్, నాయకులు జగన్, సేవ్య నాయక్, బిక్య, లక్య, రాము తదితరులు పాల్గొన్నారు.



## వచ్చేనెలలో సర్పంచ్ ఎన్నికలు: మంత్రి సీతక్క



**మహబూబాబాద్ జూన్ 13 పల్లె వెలుగు ప్రతినిధి**: తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు.. ఎప్పుడు జరుగుతాయి అనే దానిపై జనాల్లో ఆసక్తి నెలకొని ఉంది. ఎన్నికల తేదీ ఎప్పుడు ఫిక్స్ చేస్తారా అని అందరూ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న క్రమంలో తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మహబూబబాద్ జిల్లాలో పర్యటించిన ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలు జులైలో నిర్వహిం చబోతున్నామని ఆమె అన్నారు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ వారం రోజుల్లో విడుదల కానుందని అన్నారు. గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడంతో పాటు,ప్రభుత్వ పథకాలు త్వరగా అమలు కావాలంటే సర్పం చులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తుందని సీతక్క అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తల కు ఆమె పిలుపునిచ్చారు.



## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

### తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు

**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలోని కొప్పు మల్లేష్ కొద్ది రోజుల క్రిందట అనారోగ్యానికి గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.51,000/- రూపాయల సీఎం ఆర్ ఆర్ ఎఫ్ చెక్కును హైదరాబాద్ లోని గోలి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.



# జిల్లాలో మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలి.





**మత్స్యకారులకు తెప్పలు, వలల పంపిణీ. రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 13 జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో యు ఎస్ టి, నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావుపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25 తెప్పలు చేపలు పట్టే వలలు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్యకారులకు నిర్మాణ్ సంస్థ వారు తెప్పలు , వలలు అందించడం చాలా అభినందిందనీయం అని నిర్మాణ్ సంస్థ వారికి అభినందించారు. జీవంతరావు పల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నుకుని ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ములుగు మున్సిపాలిటీ లో కలవడం గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని

అందరూ ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని అశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ తమ గ్రామానికి కావలసిన ప్రతి పథకాన్ని అమలు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి వర్యులు సీతక్కకి మా గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్ననని సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక కూపన్లు.



కేసముద్రం, జూన్ 13(పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా'త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక కూపన్లు తీసుకోవాలని లబ్ధిదారులకు తహశీల్దార్ వివేక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉచిత ఇసుక కూపన్లు ఉపయోగించుకోవాలని, ఇసుక సరఫరాకు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని తహశీల్దార్ తెలిపారు. కూపన్లు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉచిత ఇసుకను పొందవచ్చున్నారు.

# కార్మిక శాఖ కార్యాలయాలలో ఖాళీలను భర్తీ చేయాలి.



కేసముద్రం, జూన్ 13(పల్లె వెలుగు అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం హైదారాబాద్ లోని కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ కు కార్మిక శాఖ కార్యాలయాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక శాఖ కార్యాలయాలలో గల ఖాళీ పోస్టులను భర్తీ చేసి కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర సంయుక్త లేబర్ కమిషనర్ ను కోరారు. కార్మిక శాఖ కార్యాలయాలలో వివిధ స్థాయిల పోస్టులు ఖాళీగా ఉండటం వలన కార్మికుల సమస్యల దరఖాస్తులకు సత్వర పరిష్కారం లభించడం లేదని, కార్మికుల క్లైములు నెలలు గడుస్తున్న పరిష్కరించడం లేదని తెలిపారు. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసి కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్, రాష్ట్ర అధ్యక్షులు తుడం అనిల్, రాష్ట్ర కమిటీ సభ్యులు మేక మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులు త్వరలో పూర్తి





**మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో 13 జూన్ పల్లె వెలుగు మంచిర్యాల పట్టణ నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టిన పనుల నిర్మాణాలు సాధ్యమైనంతగా త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు పట్టణ ప్రజల సహకారంతో క ృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు..... శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయ ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ లను కూల్చివేసే కార్యక్రమాలను పరిశీలించి ఎమ్మెల్యే మాట్లాడారు. గురువారం ప్రారంభించిన ఆలయ ప్రాంగణంలోని షాపింగ్ కాంప్లెక్స్ ను రెండు మూడు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అంతేకాకుండా ఆలయాల అంతరాగంలో కూడా ఆగమ శాస్త్ర పండితుల సలహాలతో మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. అలాగే పట్టణంలోని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు ఐటీ పార్కు నిర్మాణ పనులను లక్ష్మీ టాకీస్ నుండి రంగపేట వరకు వెళ్లే ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణాలు పట్టణంలో మాతా శిశు ఆసుపత్రి పనులు ఇదివరకే చేపట్టడం జరిగిందని వచ్చే ఐదు ఆరు నెలల్లో ఇవన్నీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బలవంత పు భూసేకరణ ను ఆపాలి

**కౌలు రైతుసంఘం నాయకులు**

రాప్తాడు అనంతపురం జిల్లా జూన్13 పల్లె వెలుగు ప్రతినిధి ఎస్ఎం పార్క్ పేరుతో మండలంలోని బొమ్మేపర్తి గ్రామ రెవెన్యూ పొలంలో చేపట్టిన బలవంతం భూసేకరణ పనులను ఆపాలని కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని కార్యాలయంలో మండల రైతుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాప్తాడు మండలం బొమ్మేపర్తి రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 37తోపాటు 27 మంది రైతులకు సంబంధించి దాదాపు 120 ఎకరాలను 60ఏళ్ల క్రితం ప్రభుత్వం డీ పట్టాలతోపాటు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిందన్నారు. అప్పట్లో పెద్దపెద్ద గుట్టలు,, రాళ్లు ఉన్న భూమిని రైతులు చదును చేసుకుని సాగు చేసుకుంటున్నారన్నారు.
కొంతమంది రైతులు బోర్లు కూడా వేసుకుని జీవనం సాగుతున్నారన్నారు.
ఈనేపథ్యంలో ఎంఎస్ఎంఇ పార్క్ పేరుతో రైతులకు భూములను దూరం చేయాలని చూడటం బాధాకరమన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పరిశ్రమల పేరుతో పేదల నుంచి భూములను దూరం చేయడం దుర్మార్గమన్నారు. పరిశ్రమలు, ఉపాధి అవసరమేగానీ పేదల చేతుల్లో ఉన్న భూములను తీసుకోవడం సబబు కాదన్నారు. కావున ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి బలవంతపు భూ సేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి పోతలయ్య, రైతులు ముత్యాలప్ప, వన్నూరప్ప, నిర్మల, మౌనిక, పార్వతమ్మ, యల్లమ్మ, మల్లికార్జున, మాధవయ్య, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# పంచమహాపాతకాలను పోగొట్టే పారిజాతం పుష్పం



మంత్రాలయం జూన్13 పల్లె వెలుగు ప్రతినిధి) మనం నిత్యం చూసే పారిజాత పూవ్వులను దేవుళ్ళకు అర్పిస్తే మానవుడు చేసుకొన్న పంపమహా పాతకాలు త ృటిలో నశించిపోతాయని పురాణేతిహాసాలు పేర్కొంటున్నాయి. పారిజాత పుష్పాలు 9 రకాలు. 1) ఎర్ర (ముద్ద)పారిజాతం. 2) రేకు పారిజాతం, 3) తెల్లగా ఎర్రకాడతో ఉండే పారిజాతం(ఇది ఎక్కువగా అందుబాటులో ఉంటుంది) 4) పసుపు పారిజాతం, 5) నీలం పారిజాతం, 6) గన్నేరు రంగు పారిజాతం, 7) గులాబీ రంగు పారిజాతం, 8) తెల్లని పాలరంగు పారిజాతం,9) ఎర్ర రంగు పారిజాతం, ఇందులోని ఎర్రరంగు పారిజాతం. ఈఎర్ర రంగు పారిజాత పువ్వులతో శ్రీమహావిష?వును ఆరాధించరాదు. ఎరుపు తమోగుణం అయితే విష?వు సత్వగుణం. పూజలకు పారిజాత పూవులను మొక్కనుంచి కోసి ఉపయోగించరాదు. పారిజాత మొక్క భగవంతుని తపస్సుచేత మెప్పించి తన పూలను తాను ఇస్తేనేతప్ప తన నుండి ఎవ్వరూ లాక్కోకూడదని తులసి వరం పొందిందట. పారిజాతం పూవులు వివిధ రంగుల్లో ఉంటాయి. పారిజాత మొక్క నుంచి జారిపడిన పువ్వులన్నీ పూజకు పనికిరావు. కేవలం తెల్లని రంగులో ఉంటూ ఎర్రని కాడ ఉన్న పువ్వులు మాత్రమే పూజకు వాడాలని అప్పుడే ఆపూజకు ఫలితం ఉంటుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఇక రంగు, వైశాల్యం, గుణం, దేవతా స్వరూపాన్నిబట్టి దేవతలను ఆయా రంగు పారిజాత పువ్వులను పూజలకు వినియోగించినపుడే ఆ పూజలకు సార్ధకత ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి. భూస్పర్శ, మ ృత్తికాస్పర్శ, జలస్పర్శ, హస్తస్పర్శ, ఆతర్వాత స్వామి స్పర్శ, ఈ ఐదు స్పర్శలతో ఉన్న పూవులతో చేసే పూజలు పంచమహా పాతకాలను పోగొడతాయని వేదవేత్తలు విశదీకరిస్తున్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం



**ఆర్ డి ఓ కేశవ్ నాయుడు**

అనంతపురం జూన్ 13 పల్లె వెలుగు ప్రతినిధి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ కేశవ నాయుడు అధ్యక్షతన గరస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ .. గరస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు మొదటిగా అవగాహన కల్పించాలని, వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే లింగ నిర్ధారణ కు పాల్పడే స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, డికాయి ఆపరేషన్స్ నిర్వహించి లింగ నిర్ధారణకు పాల్పడేటువంటి డాక్టర్లను మరియు చట్టాన్ని ఉల్లంఘించిన ఆసుపత్రులను శిక్షించాలని ఆదేశించారు. ఇదే సమయంలో నిపుణులైన డాక్టర్ల సూచనలు ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్స్ కు సంబంధించిన మందులు అమ్మేటువంటి మెడికల్ షాపులను గుర్తించి వాటిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమాన్ అన్నకు సూచించారు. మెడికల్ షాపులపపై తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ సరోజన ఆసుపత్రి డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ అబార్షన్లకు మందులు వేసుకుని గవర్నమెంట్ ఆసు పత్రులకు చివరి నిమిషంలో రావడంతో గరస్రావం అవుతోందని ఆర్డిఓ గారికి వివరించారు. ఎవరైతే గరస్రావం మాత్రలు మెడికల్ షాపులలో తీసుకుంటారో ఆ షాపులపై ఆకస్మిక దాడులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్, డాక్టర్ శంకర్ నాయక్ పీడియాస్ట్రీట్, డాక్టర్ శ్రావణి పేథాలజిస్ట్, డాక్టర్ దుర్గేష్ ఆర్డిటి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఓ గంగాధర్ , కే శాంతి లాల్ సిఐ, ఎన్జీవో రెడ్స్ నుంచి అనిత, డి ఐ వీఆర్వో ప్రభావతి, ఐసిడిఎస్ నుంచి సంధ్యారాణి, మానిటరింగ్ కన్సల్టెంట్ ఎం ఆషారాణి , సి వెంకటేష్ డిప్యూటీ హెచ్ ఈ ఓ పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు నోటీసులు...

# తీవ్రంగా స్పందించిన కవిత

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆమె ఆరోపించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. “రాజకీయ కక్ష సాధింపులో భాగంగా మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను” అని ఆమె పేర్కొన్నారు. “మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం” అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు. మరోవైపు, ప్రజా గాయకుడు గద్దర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ప్రతి సందరరేలోనూ గద్దర్ పేరును ప్రస్తావించే కాంగ్రెస్ ప్రభుత్వం, ఆయన పేరు మీద ఇస్తున్న సినిమా అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రజా గాయకుడు గద్దర్ గారిని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రతి సందరరేలో గద్దర్ పేరును జపం చేసే కాంగ్రెస్ ప్రభుత్వం, వారి పేరు మీద ఇస్తున్నటువంటి సినీ అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటో లేకపోవడం బాధాకరం” అని కవిత పేర్కొన్నారు. కనీసం అవార్డుల పంపిణీ కార్యక్రమంలోనైనా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆయనను గౌరవించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు.

# నల్లమలలో తరలిపోతున్న అటవీ సంపద ..?







**పాలేరు వాగులో అక్రమంగా ఇసుక తరలింపు ..?**

**కంచే చేను మేస్తున్న అన్నచందంగా అధికారుల తీరు..?**

**నంద్యాల ప్రతినిధి జూన్ 13 పల్లె వెలుగు –** మహానంది సమీపం లోని అడవి ప్రాంతం నుంచి అక్రమంగా అటవీ సంపదను కొల్లగొట్టి తరలిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు.నల్లమల అడవి ప్రాంతంలోని మోటు వద్ద బిల్లుడు చెట్లు,వెదురును యదేచ్ఛగా నరుకుతూ, ఎద్దుల బండ్లు,బొలెరో వాహనాల్లో అక్రమ తరలిస్తున్నారన్నారు.పెద్దరంపాలతో విలువైన చెట్ల దుండగులను కోసి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వాతావరణం కలుషితం కాకుండా మానావళిని కాపాడుతున్న పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తున్నారు.అటవీ సంపద అక్రమ వ్యాపారులకు మహానంది రాజా మార్గం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేనిపక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇంటి దొంగలే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది.ఇంటి దొంగలే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.ఫారం సమీపంలోని పాలేరు వాగులో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. పాలేరు వాగు నుంచి ఇసుక తరలిస్తూ, వాగు ఆనవాళ్లు లేకుండా ఇసుకను తోడేస్తున్నారని తెలిపారు.అటవీ శాఖ సిబ్బంది ఇందులో కీలక పాత్ర పోషిస్తూ,చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే, కనీసం స్పందించని స్థితిలో అటవీ శాఖ అధికారులు ఉన్నారని,ప్రజలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు.ఇసుక అక్రమ రవాణాపై, స్పందించకుంటే వాగు కనుమరుగు అయిపోయి, భూగర్భ జలాలు అడుగంటి, జీవకోటికి నీరు దొరకని పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం పొంచి ఉంది.అదేవిధంగా బగ్గి రోడ్డు సమీపాన ఓ ప్రైవేటు పొలంలో ఆకర్షణీయంగా కనపడడానికి నిర్మాణంలో భాగంగా,రాళ్ల గోడకు పాలేరు వాగు నుండి చిన్నచిన్న గుండ్రాళ్ళను తరలిస్తున్నారని తెలిపారు.అటవీ సంపద దోపిడీకి కాకుండా చూడాల్సిన బాధ్యత అటవీ శాఖపై ఉంది.ఆ శాఖ అధికారులు ఏనాడూ ఈ బాధ్యతను నిర్వహించిన దాఖలాలు కనిపించవు. కేసులు నమోదు చేస్తున్నారో లేదో కానీ,నిత్యం అటవీ సంపదైన బిల్లుడు కర్రలు, వెదరు, ఇసుక, గుండ్రాళ్లు యథేఛగా తరలిపోతున్నాయి.ఇప్పటికైనా మహానంది అటవి శాఖ అధికారులు అక్రమార్కులకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది. అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా తరలిపోతున్న అటవీ సంపదలను అడ్డుకట్ట వేయాలని ప్రక ృతి ప్రేమికులు, ప్రజలు కోరుతున్నారు.ల



## నేడు ఎస్ ఎస్ డాన్స్ స్టూడెంట్స్ ల మెగా షో

**అమరాపురం (పల్లె వెలుగు జూన్ 13:** మండల కేంద్రంలోని స్థానిక నీలాద్రి కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్ నందు గత 26 04 2025 నుండి ఎస్ఎస్ డాన్స్ స్టూడియో సమ్మర్ క్లాసులు నిర్వహించిన నేటి వరకు డాన్స్ క్లాస్ విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభను ప్రజలకు తెలియజేయు ఎస్ఎస్ డాన్స్ స్టూడెంట్స్ ల మెగా షో కార్యక్రమం నేడు శనివారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు సునామిశ్ శివ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, తెదేపా నాయకుడు, వ్యాపారవేత్త పి ఎస్ మారుతి ప్రసాద్, కేఎన్ఎం శివకుమార్, క ృష? హార్డ్వేర్ శ్రావణ్ పాటేల్, కే.ఎన్ సురేష్ హాజరవుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు యాంకర్ రమేష్ నీల్, డాన్స్ మాస్టర్ అఖిల్ జానీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని అమరాపురం మండలం ప్రజలు డాన్స్ స్టూడెంట్స్ మరియు వారి తల్లిదండ్రులు న ృత్య కళాకారుల అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు సునామి శివ కోరారు.

## అప్కాస్ ఎంప్లాయిస్ కి "తల్లికి వందనం" సంక్షేమ పథకాన్ని వర్తింప చేయాలి..

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు



**జూపాడుబంగ్లా జూన్ 13 (పల్లె వెలుగు)** గత ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అందకుండా తీవ్ర అన్యాయం జరిగిందని తక్షణమే తల్లికి వందనం పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వర్తింపచేయాలని ఆప్కాస్ చిరు ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచన చేసి సంక్షేమ పథకాలు వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం, రూ.25,000 కంటే తక్కువ జీతం పొందే ఉద్యోగులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ హామీ అమలు మేరకు నేడు అమలు చేసిన తల్లికి వందనం పథకాన్ని అప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు "తల్లికి వందనం" అమలు చేయాలని ఈ పథకం అమలు కాకపోవడంతో చిరు ఉద్యోగులు నిరాశతో ఉన్నారన్నారు. నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించి వారికి వచ్చే సౌకర్యాలను అమలు చేస్తే ఎలాంటి ఇబ్బంది లేదని ఇప్పుడే అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున ఆప్కా ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేసేలా జిఓ విడుదల చేయాలని వారు సి ఎం ను కోరారు. లేని పక్షంలో ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

# ఏలూరులో విశిష్ట ఆభరణాల వేదిక వేగ జ్యుయలరీ షాపును ప్రారంభించిన సినీ నటుడు నందమూరి బాలకృష్ణ






**ఏలూరు చీఫ్ బ్యూరో జూన్ 13 పల్లె వెలుగు** విశ్వసనీయతకు మరోపేరుగా నిలిచిన వేగ జ్యుయలర్స్ వారు ఏలూరు పట్టణంలో తమ 5వ నూతన షోరూంను ప్రముఖ సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక ృష? ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి సంయుక్త మీనన్ పాల్గొని సందడి చేసారు.నూతన వేగ జ్యుయలరీ షోరూం లో అందంగా అమర్చిన వేలాది రకాల ఆభరణాలను కలయతిరిగి చూసారు. కొన్ని నగల విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. నూతన షోరూం ప్రారంభం సందర్భంగా వేగ జ్యుయలర్స్ చైర్మన్ బండ్లమూడి రామోహన్ మేనేజింగ్ డైరెక్టర్– వనమా నవీన్ కుమార్ డైరెక్టర్లు – వనమా సుధాకర్, చంద్రకాంత్ మరియు చిట్లూరు నాగేశ్వరావు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలలో ప్రజలకు అదుతేమైన వారు ఆశించిన డిజైన్ ఆభరణాలు అందించాలనే లక్ష్యంతోనే తమ షోరూం ఇంతకు ముందు కాకినాడలో ప్రారంభించామని ఇప్పుడు ఏలూరు ప్రారంభించటం తమకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ముఖ్యంగా నందమూరి బాల క ృష? ఎంతో బిజీగా ఉన్నా షోరూం ను ప్రారంభించుటకు రావటం అమితానందం కలిగించినదన్నారు. వెలలేని వైభోగం తరుగులేని నమ్మకం మా అభిమతం అన్నారు. ఖాతాదారుల నమ్మకానికి కట్టుబడి నిబద్ధతతో మా షోరూమ్స్ సుస్థిరమైన వ్యాపారం సాగిస్తున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. నూతన షోరూం ప్రారంభం పురస్కరించుకుని అనేక ప్రత్యేక ఆఫర్లను ప్రవేశపెట్టామని, ప్రతి లక్ష రూపాయల కొనుగోలు పైన ఉచిత బంగారు నాణెం అందించటమే కాక, పాత బంగారం మార్పిడి పైన ప్రతి గ్రాముకు వంద రూపాయలు అదనంగా చెల్లించు ఏర్పాటు చేసామని వారు చెప్పారు. డైమండ్ (వజ్రాలు) ధర క్యారట్ ఒక్కింటికి రూ.51,999/– మాత్రమేనని ఈ సందర్భంగా వనమా బ్రదర్స్ తెలిపారు. అంతేకాక ఏలూరు షోరూం ప్రారంభం సందర్భంగా ఒక లక్కీ డ్రా ను నిర్వహించి అయిదుగురు లక్కీ డ్రా విజేతలకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల విలువైన డైమండ్ నెక్లెస్ లను బహుమతిగా అందిస్తాము అన్నారు. ఈ ఆఫర్లు అన్ని తమ ఏలూరు షోరూం నకు మాత్రమే వర్తిస్తాయని, ఈ ఆఫర్లు 30 జూన్ 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి అని వివరించారు. వేగ జ్యుయలర్స్ షోరూం నందు ప్రాచీనత నుండి ఆధునికత వరకు, సంప్రదాయ నగల నుండి ఫ్యాషన్ నగలు వరకు అన్ని రకాల ఆభరణాలు ఖతాదారుల అభిరుచి ప్రకారం అందుబాటులో ఉంటాయి. రాబోయే ఆషాడం మరియు శ్రావణ మాసములకు అవసరమైన అన్ని వేడుకల కోసం ప్రత్యేక దిగలు ఈ షోరూం లో మీకోసం ఎదురు చూస్తున్నాయని, అందరు ఈ మంచి ఆఫర్ల సదవకాశంవి నియోగించుకుని తమకు నచ్చిన నగలను కొనుగోలు చేయవలసిందిగా షోరూం యాజమాన్యం కోరారు.



## చౌడేశ్వరి అమ్మవారి ఆలయ ఈవోగా శ్రీనివాసరెడ్డి



**బనగానపల్లె జూన్ 13 పల్లె వెలుగు** నందవరం చౌడేశ్వరి అమ్మవారి ఆలయ నూతన కార్యనిర్వాహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ గా ఎన్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు ఆయనకు అందజేశారు అనంతరం మాజీ కార్యనిర్వాహణాధికారి అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు

## చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



**బనగానపల్లె జూన్ 13 పల్లె వెలుగు** ,నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భే గా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి మరియు అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ, ఆలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేద విద్యార్థులకు వరం

### మెరుగైన భోదన - నాణ్యమైన భోజనం : చైర్మన్ తహేర



**శిరివెళ్ల :** ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నేటి విద్యా సంవత్సరం నుండి సన్న బియ్యం అమలు అమలవుతున్నట్లు శిరివెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ తహేర పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అయ్యే మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభం అయినప్పటి నుండి అమలు చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు ఆధ్వర్యంలో శు క్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని చైర్మన్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ఒకవైపు మెరుగైన భోధన, మరోవైపు నాణ్యమైన భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సన్న బియ్యం పథకం చేపడుతోదన్నారు. .

గతంలో మధ్యాహ్న భోజన పథకానికి రేషన్ దుకాణాల నుంచి బియ్యాన్ని పంపించేవారని. అయితే వైసీపీ ప్రభుత్వం నాణ్యమైన బియ్యం అందించడంలో విఫలమైందని జనసేన పార్టీ నాయకులు ఇబ్రహీం ఖాన్, పెసరాయి చాంద్ భాషా పేర్కొన్నారు. దీంతో ఎంతోమంది విద్యార్థులు భోజనాన్ని తినలేకపోయేవారని ఈ సమస్యను పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం పోషక విలువలతో కూడిన సన్న బియ్యాన్ని పంపిణీ చేసిందన్నారు. విద్యార్థులు రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు సన్న బియ్యం సరఫరా చేయాలని భావించి ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం నుండే విద్యార్థిని విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న పథకం అమలవుతున్నట్టు చైర్మన్ తెహర పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణమునకు రూ. 12 లక్షలు విరాళం

**బనగానపల్లె జూన్ 13 పల్లె వెలుగు** మండల పరిధిలోని పలుకూరు వడ్డెపేట కాలనీ లో నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం కొరకు పలుకూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఎస్విర్, ఎస్ డి ఆర్ విద్యా సంస్థల అధినేతలు శనివారపు వెంకట్రామిరెడ్డి శనివారపు దస్తగిరి రెడ్డి ఇరువురు కలిసి రూ.12 లక్షలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం కొరకు తమ వంతుగా 12 లక్షలు విరాళంగా అందజేసిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు శనివారపు దస్తగిరి రెడ్డి వెంకట్రామిరెడ్డి లకు మనసూార్తిగా క ృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారికి వారి కుటుంబానికి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మద్యాన్ని మతంతో పోల్చిన బాలీవుడ్ లెజెండరీ గీత రచయిత జావేద్ అక్తర్

ప్రముఖ రచయిత, కవి జావేద్ అక్తర్ ఇటీవల మతం, మద్యంపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ రెండింటి మధ్య పోలిక తెస్తూ, రెండూ మితంగా ఉన్నంతవరకే ప్రయోజనకరమని, అతిగా మారితే మాత్రం హానికరం అని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో తాను మద్యపాన వ్యసనానికి గురై, దాని నుంచి బయటపడ్డానని అంగీకరించిన జావేద్ అక్తర్, ప్రస్తుతం చాలా సంవత్సరాలుగా మద్యానికి దూరంగా ఉంటున్నారు. ఇటీవల ఆజ్ తక్ రేడియోతో జరిగిన ఒక సంభాషణలో, మద్యం మంచిదా చెడ్డదా అనే ప్రశ్నకు జావేద్ అక్తర్ సమాధానమిస్తూ, "ఏదైనా సరే అతిగా తీసుకుంటే చెడ్డదే. కొద్దిగా తీసుకుంటే ఫర్వాలేదు, కానీ సమస్యల్లా ప్రజలు ఆ కొద్ది మోతాదుతో ఆగకపోవడమే" అని అన్నారు. "పాలు రెండు గ్లాసులు తాగితే ఆపేస్తారు, కానీ మద్యం రెండు గ్లాసులతో ఆపలేరు" అని ఆయన తెలిపారు. మద్యం, మతం రెండింటిలోనూ చాలా సారూప్యతలు ఉన్నాయని జావేద్ అక్తర్ పేర్కొన్నారు. "అమెరికన్లు ఒకప్పుడు ఒక సర్వే చేశారు. అసలు తాగని వారు, రోజూ ఒక బాటిల్ మొత్తం తాగేవారు.. వీరిలో ఎవరు ఎక్కువ కాలం జీవిస్తారని ఆ సర్వేలో తేలింది. ఇద్దరూ ఎక్కువ కాలం జీవించరని కనుగొన్నారు. రాత్రి భోజనానికి ముందు కచ్చితంగా రెండు పెగ్గులు తీసుకునేవారే ఎక్కువ కాలం జీవిస్తారని తెలిసింది. ఔషధాల్లో కూడా ఆల్కహాల్ ఉంటుంది, మరి అదెలా చెడ్డది అవుతుంది? అతిగా సేవించడమే చెడ్డది" అని ఆయన వివరించారు. "ఒక వ్యక్తి రెండు గ్లాసుల పాలు తాగితే ఫర్వాలేదు, కానీ రెండు గ్లాసుల విస్కీ తాగితే అది సరికాదు. ప్రజలు ఎప్పుడూ రెండు గ్లాసులతో ఆగరు" అని జావేద్ అక్తర్ వ్యాఖ్యానించారు. మతం విషయంలోనూ ఇదే వర్తిస్తుందని ఆయన అన్నారు. "ఒక వ్యక్తిలో కొంచెం మతం ఉంటే, అతను బాగానే ఉంటాడు. కానీ అది కొంచెంతో ఆగదు. రెండు పెగ్గుల మతం కూడా ఫర్వాలేదు, రెండు పెగ్గుల మద్యం కూడా ఫర్వాలేదు. సమస్యల్లా వ్యక్తి ఆ రెండు పెగ్గులతో ఆగకపోవడమే, అందుకే దానికి దూరంగా ఉండాల్సి వస్తుంది" అని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# భారత రాజ్యాంగం వర్ధిల్లాలి డి ఎచ్ పి ఎస్



**మడకశిర పల్లె వెలుగు న్యూస్ జూన్ 13:** పట్టణంలోని డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు ఆధ్వర్యంలో మాని మంత్రి వర్యులు రఘువీరా రెడ్డి బహూకరించిన 50 భారత రాజ్యాంగ పుస్తకాలను మాజీ శాసన సభ్యులు కె సుధాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గత ఈ సందరరేగా ఎం ఆర్ హనుమంతు మాట్లాడుతూ బీజేపీ అధికారాన్ని చేపట్టిన తరువాత ఆ పార్టీకి చెందిన కొంత మంది నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గత 11 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగపైన ఎక్కువగా చర్చ జరుగుతోందని, ఈ చర్చకు ప్రధానంగా రెండు కారణాలు కనపడతాయన్నారు. ఒకటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 2008లో నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని, రెండో కారణం 2014 లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాజ్యాంగంలో ఏమైన మార్పులు చేయబోతున్నారా? మార్పులు జరిగితే బడుగు బలహీన వర్గాలకు ప్రస్తుతం ఉన్న హక్కులు-రిజర్వేషన్లు అధికారాలకు ప్రమాదం ఏర్పడుతుందా? అన్నది కూడా ప్రధాన చర్చనీయాంశంగా మారిందన్నారు. బహుజనుల ఏకమై భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనే అందోళన కూడా మొదలయిందని ఇది వరకు రాజ్యాంగాన్ని విశ్లేషించేవారు ఎవరు అంటే అది కేవలం న్యాయవాదులు - న్యాయ నిపుణులు - కోర్టులు అనే పరిమితమైన భావన ఉండేదని, కాని ప్రస్తుతం రాజ్యాంగ అంశాలపై అవగాహన పెరిగిందని, సాధారణ ప్రజలకు మరి ముఖ్యంగా అణగారిన వర్గాల సంఘాలు నాయకులు, మేధావులలో చర్చ వ్యాపించిందన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులు అధికారాల పట్ల జాగ ృతి పెరిగిందని, ఇంకాను రాజ్యాంగం అమలు- ప్రభుత్వాల పని తీరుపై గమనించటం ఎక్కువయ్యిందని. పార్లమెంటు-అసెంబ్లీలు, కోర్టులు ఇచ్చే తీర్పులు-వాటి బాగోగులపై ఎప్పటికప్పుడు ప్రజలలో కూడ చర్చ జరుగుతూనే వుందన్నారు. రాజ్యాంగంలోని అంశాలకు- కోర్టులు ఇచ్చే తీర్పులు అనుకూలంగా ఉన్నాయా? లేక వ్యతిరేకంగా ఉన్నాయా? ప్రభుత్వం చేసే విధానాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నాయా? లేదా అనేది దానిని సాధారణ ప్రజలు గమనించటం బాగా పెరిగిందన్నారు. అసలు రాజ్యాంగంలో ఏయే అంశాలు ఉన్నాయి, అవి అమలు అవుతున్నాయా,అనే విషయాలను తెలుసు కోవాలన్నారు. రాజ్యాంగాన్ని చదవాలి,అనే ఆసక్తి-కోరిక కోట్లాది ప్రజలలో రోజురోజుకూ పెరుగుతున్నదని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలలో, సంఘాలలో పార్టీలలో రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న ఈ సమయంలో రాజ్యాంగ ప్రతిని సులభమైన తెలుగు భాషలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా అందించటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగ విషయాలను చదివి రాజకీయంగా పరిపుష్టి కావటానికి తోడ్పడుతుందని, సమాజం ప్రభుత్వాలు, కోర్టుల యెడల అప్రమత్తంగా ఉడటానికి ఇది ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. 25 నవంబర్ 1949 న డా. బి.ఆర్. అంబేద్కర్ చేసిన చారిత్రాత్మక ప్రసంగం అందరికి దిక్సూచిగా ఉపయోగపడుతుందని, ఇది చదివిన వారికి నూతన ఆలోచన విధానం సమాజంలో నెలకొన్న వైరుధ్యాలను సులభంగా తెలియ జేస్తాయన్నారు. రాజ్యాంగం కార్యనిర్వాహక వర్గం న్యాయ శాఖలు ఒకదానికి మరొకటి విడదీయరా నివిగాఉంటాయనిఒకటి పని చేయకపోతే, మరొకటి దారి తప్పుతుంది. ఫలితాలు కూడ తారుమారు అవుతాయన్నారు. ఒకదానిలో లోపం ఏర్పడితే అనుకున్న లక్ష్యమే తారుమారు అవుతుందన్న అంబేద్కర్ హెచ్చరికను సదా మనం గుర్తుంచుకోవాలన్నారు. .ఏయే సందరాలేలో బ్రిటిషు వారితో పోరాడి సాధించి పెట్టీన హక్కులు అధికారాలు రిజర్వేషన్ల చట్టాలను శాసనాల చరిత్రను దీనిలో వివరించడం వల్ల పాఠకులకు భారత రాజ్యాంగం మీద సంపూర? అవగాహన కలిగించినట్ల యిందన్నారు. భారత దేశ నిర్మాణంలో బహుజన ద ృక్పదంతో పనిచేస్తూ ఈ మహత్తర కార్యానికి పూనుకోవటం గొప్ప విషయమన్నారు. బహుజన సమాజానికి బుద్ధుడు, సామ్రాట్ అశోక చక్రవర్తి,ఛత్రపతి శివాజి, మహాత్మా జ్యోతిరావుపూలే,సావిత్రిభాయిపూలే,ఛత్రపతి సాహుమహా రాజ్,నాల్వాడి క ృష? రాజ ఒడేయార్, డాక్టర్ బి అర్ అంబేద్కర్,నారాయణ గురు, పెరియార్ ఈ వి రామస్వామి నాయకర్, మాన్యవార్ కాన్షీరామ్, మొదలగు మహనీయుల చరిత్రలను,తెలియచేయడం మనందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు.ఈ సమయంలో భారత సమాజంలోని అన్ని వర్గాలకు, కులాలకు సామాజిక న్యాయం సమానత్వం కోసం ప్రజల సార్వభౌమ అధికారాల కోసం ఇంత మంచి పుస్తకాన్ని ఉచితంగా అందించడం జరిగిందన్నారు.

## సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం
## వైకాపా సీనియర్ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి

**తల్లికి వందనం పథకానికి కూటమి ప్రభుత్వం షరతులు పెట్టడం అన్యాయం: సీనియర్ వైకాపా నాయకుడు భూమా కిషోర్**



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 13 పల్లె వెలుగు** తల్లికి వందనం పథకానికి కూటమి ప్రభుత్వం షరతులు పెట్టడం అన్యాయమని వైసిపి సీనియర్ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా సందరరేగా సంబరాలు చేసుకుంటుందని ప్రజలకు ఏమి చేశారని సంబరాలు చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను పూర్తి చేశామని మీడియా ఇంటర్వ్యూలో చెబుతున్నారని ఇది ప్రజలను నేరుగా మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. కూలటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అభివ ృద్ధి ఊసే లేదన్నారు. ఇంకా సూపర్ సిక్స్ హామీల్లోని 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భ ృతి ,అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ప్రతి మహిళకు 1500 రూపాయలు పథకాలు ఎప్పుడు అమలు చేస్తారని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో షరతులు లేకుండా తల్లికి వందనం ఇస్తామని చెప్పి ఇప్పుడు షరతులతో ఆ పథకాన్ని అమలు చేశారన్నారు. ఉచిత సిలిండర్లు ఎంతమందికి ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు. ఇంటింటికి రేషన్ పథకాన్ని నీరు కార్చారన్నారు. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్కు అమలు చేయడంగా పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో సహజ వనరులు ఎమ్మెల్యేలకు ఏటీఎంలుగా మారాయని ఆయన విమర్శించారు. ఆళ్లగడ్డ విషయానికొస్తే సంవత్సరానికి 5 వేల ఉద్యోగాలు ఇస్తామని ఎమ్మెల్యే చెప్పారని, ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. చిరు వ్యాపారులకు గేట్లు వసూలు చేయమని చెప్పి నేడు గేట్ల పేరుతో విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లతో బిజీ అయిపోయారన్నారు. తాము ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నామని షరతులు లేకుండా పథకాలు అమలు చేయాలని.. ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని భూమా కిషోర్ రెడ్డి అన్నారు.

# రాష్ట్రంలో పండుగ వాతావరణం

**సూపర్ సిక్స్ లోని మరో హామీ అమలు**
**అర్హులందరికీ తల్లికి వందనం పథకం**
**రాష్ట్రంలో 67.27 లక్షల మందికి తల్లికి వందనం పథకం**
**ఏలూరు జిల్లాలో అర్హులైన 2.15 లక్షల విద్యార్థులకు చెందిన 1.41 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం పథకం**
**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**ఏలూరు(నూజివీడు)చీఫ్ బ్యూరో,జూన్ 13: పల్లె వెలుగు** సూపర్ సిక్స్ లోని మరో హామీ అయిన తల్లికి వందనం అమలు కావడంపై రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కుటుంబంలో ఒక విద్యార్థికే ఆర్థిక సాయాన్ని పరిమితం చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నా నిబంధనలు మేరకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం నిర?యించిందన్నారు. ఆ మేరకు ఏలూరు జిల్లాలో ఇప్పటికే అర్హులైన 2,15,082 అర్హులైన విద్యార్థులుగా గుర్తించి ప్రతి విద్యార్థికి రూ.15 వేల వంతున ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా జిల్లాలో 1,40,764 తల్లులను నిర్ధారించారన్నారు. ఈ మేరకు శుక్రవారం నుంచి అర్హులైన పిల్లల తల్లుల ఖాతాల్లోకి నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభం కావడం ఆనందదాయకమన్నారు. విద్యార్థుల తల్లులకు ఆసరాగా తల్లికి వందనం నిలుస్తుందన్నారు. ఒక్కొక్క విద్యార్థికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించే ప్రక్రియలో స్కూల్ శానిటేషన్, మెయింటెనెన్స్ కింద రూ.2 వేలు మినహాయింపు చేసి మిగిలిన రూ.13 వేలు చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు అధికారం చేపట్టిన ఏడాదిలోనే తల్లికి వందనం నిధులు అందాయని హర్షం వ్యక్తం చేశారు.

## మూడు బైకులను ఢీ కొట్టిన కారు.. యువతి మ ృతి
## ఆరుగురికి తీవ్ర గాయాలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువతి మ ృతి చెందగా, 6 మంది తీవ్రంగా గాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన %ూ10జుఔ%3385 నెంబర్ గల కారు కడప వైపు వెళ్తున్న క్రమంలో మూడు బైకులను వెనుక వైపు నుండి ఢీకొని బైకులను ఈడ్చుకుంటూ వెళ్ళింది. ఈ ప్రమాదంలో నందిని ( 18) అనే యువతి మ ృతి చెందగా, మరో ఆరు మంది వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వ్యక్తులందరూ మోటారు బైకులపై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకునే చిరు వ్యాపారులు. పొట్టకూటి కోసం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రకాశం జిల్లా గిద్దలూరు కు చెందిన ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకునే చిరు వ్యాపారులు ఆళ్లగడ్డకు వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుందనిఆళ్లగడ్డ రూరల్ సీఐమురళీధర్ రెడ్డి తెలిపారు. ఆళ్లగడ్డ మండల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మానవత్వం చాటుకున్న శిరివెళ్ళ సీఐ దస్తగిరి బాబు: ప్రమాదం జరిగిన సమయంలో విధి నిర్వహణలో భాగంగా సీఐ దస్తగిరి బాబు ఆళ్లగడ్డకు వస్తుండగా యాక్సిడెంట్ ను గమనించి వెంటనే తమ వాహనం ఆపి క్షతగాత్రులకు సహాయక చర్యలు అందించారు. ప్రమాదం జరిగిన స్థలం తమ పరిధిలోకి రానప్పటికీ ఆయన ఆసుపత్రికి ఫోన్ చేసి అంబులెన్స్ ను రప్పించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో మరి కొందరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సందరరేగా ప్రజలు సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు చేసిన సేవలను ఎంతగానో అభినందించారు.

# ప్రతి ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీటిని అందిస్తాం.





**మంచినీటి శుద్దీకరణ యంత్రాన్ని ప్రారంభించిన.. రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు ) జూన్ 13 :** ప్రతి ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీరు అందించుటకు నీటి శుద్దీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్దీకరణ యంత్రాన్ని (ఆటోమేటిక్ క్లోరినేషన్ డొసింగ్ సిస్టము) రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలోనే మొట్టమొదటగా ఏర్పాటు చేయబడిన "ఈ సాంకేతికత లక్షలాది మందిని తాగునీటి సమస్య నుండి కాపాడుతుందని, ప్రతి గ్రామీణ ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీరు అందుతుందని, సెన్సార్ ఫీడ్బ్యాక్ ఆధారంగా ఆటోమేటెడ్ డోసింగ్ అవుతుంది. మానవ తప్పిదాలు, నిర్వహణ ప్రయత్నాలను బాగా తగ్గిస్తుందని తెలుపుతూ ఈ సాంకేతికత జల్ జీవన్ మిషన్ కోసం ఒక ముఖ్యమైన ముందడుగు అని సార్వత్రికంగా స్వఛమైన తాగునీటిని పొందాలనే జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని తెలిపారు. ఇనిషియేటివ్ ఇంజనీరింగ్ కంపెని ద్వారా అభివ ృద్ధి చేయబడిన ఈ వ్యవస్థ జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ద్వారా ఎంపానెల్ చేయబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపాల్ కమిషనర్ సంపత్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మాజి పంచాయతీ కార్యదర్శి రఘు, పాల్గొన్నారు.



## మున్సిపాలిటీల అభివ ృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి.

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎంఎల్ఏ మురళీ నాయక్.**



**కేసముద్రం, జూన్ 13( పల్లె వెలుగు** మహబూబాబాద్ నియోజక వర్గంలో నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ, మహబూబాబాద్ మున్సిపాలిటీల అభివ ృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహబూబాబాద్ ఎంఎల్ఏ డా.మురళీ నాయక్ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీల అభివ ృద్ధికి నిధులు కావాలని అడిగిన వెంటనే కేసముద్రం మున్సిపాలిటీకి రూ.100 కోట్లు, మహబూబాబాద్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు మంజూరు చేసినట్లు ఎంఎల్ఏ మురళీ నాయక్ తెలిపారు. మహబూబాబాద్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కూడా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఎంఎల్ఏ తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గ అభివ ృద్ధికి సహకరిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.



# ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ.17 లక్షలు వసూలు




**అనంతపురం జూన్ 13 నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** నిందితుడు ఏపీలోని అనంతపురం జిల్లా వాసి అరెస్టు.. రూ.8 లక్షల నగదు స్వాధీనం చదివింది ఏడో తరగతి.. కానీ తాను నీటి పారుదలశాఖ మేనేజర్నని చెప్పుకున్నాడు ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లా ధర్మవరం వాసి మాదిన్నె క ృష? అలియాస్ వేణుగోపాల్ రెడ్డి. 2021లో నల్లగొండ జిల్లా దేవరకొండకు వచ్చిన మాదిన్నె క ృష?.. స్థానిక బీఎన్ఆర్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. తాను డిండి ప్రాజెక్టు మేనేజర్నని, ఉద్యోగాలిప్పిస్తానని అదే కాలనీ వాసులు మూడావత్ స్వాతి, షేక్ తబ్రేజ్లను నమ్మించి రూ.17 లక్షలు వసూలు చేశాడు. మూడేళ్లయినా ఉద్యోగం రాకపోవడంతో బాధితులు అనుమానంతో ప్రశ్నించడంతో ఇటీవలే ఇంటికి తాళం వేసి పరారయ్యాడు. మోసపోయామని గ్రహించిన బాధితులు గత మార్చి ఒకటో తేదీన దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఐ నర్సింహులు ఆధ్వర్యంలో గాలింపు చేపట్టిన దేవరకొండ పోలీసులు.. అనంతపురంలో నిందితుడ్ని అరెస్టు చేసి, అతడి వద్ద రూ.8 లక్షలు రికవరీ చేసినట్లు ఏసీపీ మౌనిక గురువారం మీడియాకు చెప్పారు. పరారైన మాదిన్నె క ృష? భార్యది ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం. కొద్ది రోజులు అక్కడే నివాసం ఉన్న క ృష? కుటుంబం.. చిట్టీలు నిర్వహించి ఖాతాదారులకు నగదు చెల్లించ లేదన్న ఆరోపణలున్నాయి. అనంతపురం, కొణిజర్లలోనూ ఉద్యోగాలిప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి నగదు వసూలు చేసిన క ృష?పై చీటింగ్ కేసు నమోదైందని ఏసీపీ మౌనిక తెలిపారు.

# ఏపీలో రేపు పిడుగులతో కూడిన వర్షాలు

**ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు**

**రేపు చాలా ప్రాంతాల్లో మేఘావృతం, పిడుగులతో వానలు**

**కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు**

**మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం**

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏపీఎస్డీఎంఏ సూచన**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వర్ష సూచన వెలువరించింది. ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది. దీని ఫలితంగా, శనివారం (రేపు) రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావ ృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కూడా నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్డీఎంఏ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఏపీఎస్డీఎంఏ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... ద్రోణి ప్రభావం వలన రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలబడరాదని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం కూడా అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని ప్రఖర్ జైన్ భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు



**ఈనెల 16న ఉదయం 10 గంటలకు**

**ఏసీబీ ముందు విచారణకు హాజరు**

**హైదరాబాద్ న్యూస్ టుడే( నంది పత్రిక ) టి జి బ్యూరో : జూన్ 13:** ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. ఇంతకు ముందే నోటీసులు జారీ చేసినా.. తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని రాలేనని.. వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని చెప్పారు. కేటీఆర్ చెప్పింది వినకుండా ఆ మేరకు ఏసీబీ అధికారులు ఇప్పుడు నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో ఓ సారి ఈడీ ఎదుట కూడా హాజరయ్యారు. ఓ సారి ఏసీబీ విచారణకు వెళ్లినా లాయర్ ను అనుమతించలేదని మళ్లీ వెనక్కి వెళ్లిపోయారు. అప్పట్లోనే మరోసారి పిలుస్తారని ప్రచారం జరిగింది కానీ ఎలాంటి నోటీసులు రాలేదు. చాలా కాలం తర్వాత గత నెలలో నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులపై అప్పట్లో కేటీఆర్ సోషల్ మీడియాలో వేదికగా స్పందించారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కేసు పూర్తిగా రాజకీయ వేధింపు అయినప్పటికీ, నేను ఖచ్చితంగా ఏజెన్సీలతో సహకరిస్తానననిప్రకటించారు. ఫ్రీ ప్లాన్ గా చాలా ముందుగానే పార్టీ కార్యక్రమాల కోసం యూకే %ഭ% యూఎస్ఏ వెళ్లాలనినిర?యించుకున్నానని తెలిపారు. తాను తిరిగి వచ్చిన తర్వాత వారి ముందు హాజరవుతాను. అని ఏసీబీ అధికారులకు అదే విషయాన్ని కేటీఆర్ లిఖితపూర్వకంగా తెలియజేశాననని ప్రకటించారు. ఆ ప్రకారం ఇప్పుడు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఏసీబీ కేసును క్వాష్ చేయాలని కేటీఆర్ సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు. కానీ అనుకున్న ఫలితంరాలేదు. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ను వెంటనే విచారించాల్సిన అవసరం లేదని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. దీంతో అప్పట్లో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. 'అసలు ఫార్ములా ఈ రేస్ ఎందుకు తీసుకురావాలనుకున్నారు.? ఎవరి నిర?యం వల్ల నగదు బదిలీ చేశారు.?, హెచ్ఎండిఏ నిధులు ఎలా బదిలీ చేశారు.?, అగ్రిమెంట్లు, ఆర్బీఐ అనుమతి లేకుండా ఎలా చెల్లింపులు చేశారు.?, హెచ్ఎండిఏ నుంచి ఈ కార్ రేసింగ్కు రూ.55 కోట్లు ట్రాన్స్ఫర్ ఎలా జరిగింది.?, ఐటీకి హెచ్ఎండిఏ రూ.8.6 కోట్లు ఎందుకు పే చేయాల్సి వచ్చింది.?, 10 సీజన్స్ నిర్వహించాలని వారు షరతులు విధించారా.?, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిల పాత్ర ఏంటి.?' వంటి వాటిపై గత విచారణలో అడిగినట్లుగా చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఫార్ములా ఈ నిర్వహించే కంపెనీకి హెచ్ఎండీఏ ఖాతా నుంచి యాభై కోట్ల ను చెల్లించారు. అయితే అలాంటి చెల్లింపుల కోసం కనీసం కేబినెట్ అనుమతి కూడా తీసుకోలేదు. కేవలం కేటీఆర్ నోటి మాట ద్వారానే చెల్లించేశారు. తర్వాత ఎన్నికల్లో.. బీఆర్ఎస్ పరాజయం పాలైంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో యాభై కోట్ల గోల్ మాల్ పై చర్యలు ప్రారంభించారు. అయితే తన ఆదేశంతోనే చెల్లించామని కేటీఆర్ అంగీకరిస్తున్నారు. ఫార్ములా ఈ రేసు కోసం.. హైదరాబాద్ మహానగరం అభివ ృద్ధి కోసమే చెల్లించామని అంటున్నారు. ఇందులో అవినీతికి అవకాశమే లేదని చెబుతున్నారు. కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఇవ్వడం పై ఖండించిన ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి హరీష్ రావు కాగా కేటీఆర్ కు ఏసీబీ మళ్లీ నోటీసులు జారీ చేయడంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా స్పందించారు. రాజకీయ కక్షలో భాగంగా కేటీఆర్ కు నోటీసులు ఇచ్చారని, ఎన్ని కుట్రలు చేసినా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. ఇదే అంశంపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందిస్తూ, దర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఫార్ములా ఈ రేసింగ్ తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని, తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కేటీఆర్పై మీ నోటిసుల ప్రతాపం..? అని హరీష్ వ్యాఖ్యానించారు.

# రామాలయంలో జ్యేషా'భిషేకం ఉత్సవాలు



భద్రాచలం మంగళవారం నుంచి జ్యేషా'భిషేకం ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు ఈ రోజు అంకురార్పణ జరగనుంది. ఈ సందరరేగా బుధవారం అభిషేకం కార్యక్రమంతో రామయ్య నిత్య కళ్యాణం కార్యక్రమాన్ని ఆలయ అధికారులు నిలిపివేయనున్నారు. కాగా వేసవి సెలవులు ముగియనుండడంతో శని, ఆదివారాలు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణమంతా శ్రీరామ నామస్మరణలతో మారుమోగింది. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో వేచి ఉన్నారు. సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రధాన ఆలయంలోని లక్ష్మణ సమేత సీతారాముల మూలమూర్తులకు ఆలయ అర్చకులు బంగారు తులసీదళాలతో అర్చన చేశారు. భక్తులు భారీగా తరలి రావడంతో ఉచిత దర్శనానికి 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పడుతోంది.

# జాగ్రత్తగా ఉండండి!

## అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దు

## డిబేట్లో ఇతరులతో చేయనివ్వొద్దు

## సాక్షి యాంకర్ కొమ్మినేనికి సుప్రీం హెచ్చరిక

## జైలు నుంచి విడుదలకు ఆదేశం



**న్యూఢిల్లీ, జూన్ 13** రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని, టీవీ డిబేట్లో ఇతరులను అసభ్యకర వ్యాఖ్యలు చేయనివ్వొద్దని సాక్షి చానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును సుప్రీంకోర్టు హెచ్చరించింది. అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో భవిష్యత్లో జాగ్రత్తగా ఉండాలని స్పష్టంచేసింది. పత్రికా స్వేఛను కాపాడాల్సి అవసరం ఉందని, ఆయన వాక్స్వాతంత్ర్యాన్ని, జర్నలిస్టు హక్కులను రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ఆయన్ను జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. ట్రయల్ కోర్టు విధించే షరతులకు లోబడి బెయిల్ ఇస్తున్నట్లు పేర్కొంది. కొమ్మినేని దాఖలు చేసిన రిట్ పిటిషన్ శుక్రవారం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. రాష్ట్రప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా, కొమ్మినేని తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ దవే, పొన్నవోలు సుధాకర్రెడ్డి వాదనలు వినిపించారు. 'ఎవరైనా అసభ్యమైన వ్యాఖ్య చేస్తే.. మనం దానిని నవ్వుతూ తేలికగా తీసుకుంటాం. వారిని సహకుట్రదారులుగా పరిగణించలేం' అని జస్టిస్ మన్మోహన్ పేర్కొన్నారు. జస్టిస్ మిశ్రా కూడా ఆయనతో ఏకీభవించారు. దీంతో ధర్మాసనం కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశించింది. రాష్ట్రప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. 8 వారాల్లో సమాధానమివ్వాలని ఆదేశించింది.

# జపాన్ పర్యటనకు ముగ్గురు తెలంగాణ విద్యార్థులు ఎంపిక



**హైదరాబాద్, జూన్ 13** జాతీయ స్థాయి సైన్స్ పరిశోధనల్లో సత్తా చాటిన ముగ్గురు తెలంగాణ విద్యార్థులు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో మొత్తం 54 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారిలో నారాయణపేట గురుకుల పాఠశాల విద్యార్థి ఏ.శివారెడ్డి, మంచిర్యాల జిల్లా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని సాయి శ్రీవల్లి, కరీంనగర్ జిల్లా పరమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థిని శుభశ్రీ సాహు ఉన్నారు. వీరు ఈనెల 15 నుంచి 21 వరకు జపాన్లో పర్యటించనున్నారు. భారత్లోని యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ (జెఎసటీ) ఈ కార్యక్రమాన్ని 2016 నుంచి నిర్వహిస్తోంది. ఇప్పటివరకు తెలంగాణ నుంచి 21 మంది విద్యార్థులు జపాన్లో పర్యటించారని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) సంచాలకులు జి.రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయ్ భాయ్ ఇక లేరంటే నమ్మలేకపోతున్నాను: ప్రధాని మోదీ



గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ అహ్మదాబాద్లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విజయ్ రూపానీ కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందరరేగా రూపానీతో తనకున్న దశాబ్దాల అనుబంధాన్ని, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధతను మోదీ గుర్తుచేసుకున్నారు."విజయ్భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి నా సంతాపం తెలియజేశాను. విజయ్భాయ్ ఇక లేరనే వార్తను నేను అంగీకరించలేకపోతున్నాను. ఆయనతో నాకు సంవత్సరాల తరబడి అనుబంధం ఉంది. ఎన్నో క్లిష్ట సమయాల్లో మేమిద్దరం భుజం భుజం కలిపి పనిచేశాం" అని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రూపానీ అత్యంత నిరాడంబరమైన, సౌమ్య స్వభావం కలిగిన వారని, కష్టపడి పనిచేసే తత్వం, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారని ప్రధాని కొనియాడారు. పార్టీ సంస్థాగత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూనే ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని గుర్తు చేసుకున్నారు. రాజ్కోట్ మున్సిపల్ కార్పొరేషన్లో పనిచేసినా, రాజ్యసభ సభ్యుడిగా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా, కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినా, ప్రతి పాత్రలోనూ విజయ్ రూపానీ తనదైన ప్రత్యేక ముద్ర వేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "విజయ్భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. గుజరాత్ అభివ ృద్ధి ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన ఎన్నో చర్యలు తీసుకున్నారు, అందులో 'ఈజ్ ఆఫ్ లివింగ్' (జీవన సౌలభ్యం) ఒకటి. ఆయనతో జరిగిన సమావేశాలు, చర్చలు ఎప్పటికీ గుర్తుంటాయి" అని ప్రధాని మోదీ తెలిపారు. విజయ్ రూపానీ గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తుండగా ఈ దురెటన జరిగింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే విమానం కుప్పకూలింది. ఈ విమానంలో ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బందితో పాటు 230 మంది ప్రయాణికులు, మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో భారత సంతతికి చెందిన బ్రిటిష్ ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ ఒక్కరే ప్రాణాలతో బయటపడ్డారు. ప్రధాని మోదీ అహ్మదాబాద్లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్వాస్ కుమార్ను కూడా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# రూ.611 కోట్ల అగ్రిగోల్డ్ ఆస్తులు.. బాధితులకు అప్పగించేందుకు కోర్టు అనుమతి

**హైదరాబాద్, జూన్ 13** అగ్రిగోల్డ్ కంపెనీకి సంబంధించి గతంలో ఈడీ అటాచ్ చేసిన రూ.611 కోట్ల ఆస్తులను బాధితులకు అందించే ప్రక్రియకు నాంపల్లి కోర్టు అనుమతిచ్చింది. ఈ ఆస్తుల మార్కెట్ విలువ దాదాపు రూ.వెయ్యి కోట్లకు చేరిందని ఈడీ అధికారులు తెలిపారు. అగ్రి గోల్డ్ స్కామ్కు సంబంధించి ఇప్పటి వరకు ఈడీ జప్తు చేసిన రూ.3,950 కోట్ల ఆస్తులను బాధితులకు అప్పగించారు. బాధితులకు తిరిగి చెల్లించే ప్రక్రియలో మార్కెట్ విలువ ప్రకారం రూ.7,000 కోట్ల ఆస్తులను అప్పగించామని ఈడీ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మౌలిక వసతులతో ప్రగతికి బాటలు



దేశ ప్రగతి మౌలిక సదుపాయాల వ ృద్ధిపై ఆధారపడి ఉంటుంది. పౌరులకు అవసరమైన సేవలు అందించడం వీటితో సాధ్యపడుతుంది. మౌలిక సదుపాయాల కల్పన ఒక్క రోజులో జరిగే పని కాదు. దీరికాలిక, స్వల్పకాలిక లక్ష్యాలతో ప్రభుత్వాలు పనిచేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో ఇతర దేశాలపై ఆధారపడకుండా, స్వయం సమ ృద్ధితో దేశీయంగా సాంకేతికతను అభివ ృద్ధి చేసుకుంటూ, అవసరమైన మౌలిక వసతులను అభివ ృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. మన దేశం అంతర్జాతీయ అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందడంలో ఈ వసతులదే కీలక భూమిక. దీనిని గుర్తించిన నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దార్శనిక ద ృక్పథంతో పనిచేస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతను కల్పించింది. వీటి కల్పనలో స్థిరమైన వ ృద్ధిని కొనసాగించడం, జాప్యాన్ని నివారిస్తూ సకాలంలో ప్రాజెక్టులను పూర్తిచేయడం మరొక కీలక అంశం. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ పనిచేస్తేనే నిర్ధారిత లక్ష్యాలను చేరుకోగలం. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను పట్టణాలతో అనుసంధానించే ప్రక్రియలో భాగంగా గ్రామీణ రహదారుల నిర్మాణం గత 11 సంవత్సరాలలో వేగం పుంజుకోవడం శుభపరిణామం. దేశంలో దాదాపుగా 99 శాతం గ్రామాలను అనుసంధానించే కార్యక్రమం పూర్తిచేశారు. రైల్వే లైన్ల డబ్లింగ్, రైలు మార్గాల విద్యుదీకరణ, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తొలిసారిగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ స్వదేశీ సెమీ, హై స్పీడ్ రైళ్లు పరుగులు తీయడం నిర్ధారిత లక్ష్యాన్ని చేరుకోవడానికి నిదర్శనం. అందుబాటు వ్యయంతో ప్రజలకు విమాన ప్రయాణ స్వప్నాన్ని సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేసింది. గత దశాబ్ద కాలంలో 85 విమానాశ్రయాల నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటితో పాటు 73 విమానాశ్రయాలు, 13 హెలిపోర్టులు, 2 జల విమానాశ్రయాలను ఉడాన్ పథకంతో అనుసంధానించారు. పెద్ద నగరాలకు పరిమితమైన మెట్రో రైలు సౌకర్యాన్ని గత పదేళ్లలో 23 నగరాలకు చేరువ చేశారు. రవాణా వ్యయాన్ని తగిస్తూ అంతర్జాతీయ వాణిజ్యానికి చేయూతనిస్తూ అంకుర సంస్థలు, వ్యాపారులు, రైతులకు నూతన అవకాశాలను చేరువ చేయడానికి క ృషి చేస్తున్నారు. పీఎం గతిశక్తి జాతీయ బ ృహత్ ప్రణాళిక(ఎన్ఎంపీ)లో భాగంగా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమగ్ర, సమీక ృత ప్రణాళిక రూపొందించే దిశగా ఒక ప్రగతిశీల విధానంగా దీనిని తీర్చిదిద్దారు. 2014 నుంచి 2024 మధ్య రోడ్డు రవాణా, జాతీయ రహదారుల బడ్జెట్ 570 శాతం పెరిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో 400 వందే భారత్ రైళ్ల తయారీ లక్ష్యంలో భాగంగా ప్రస్తుతం 136 రైళ్లు ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. అలాగే రోజువారీ జాతీయ రహదారుల సగటు నిర్మాణ వేగం 2025లో 34 కిలోమీటర్లకు చేరింది. రైలు ప్రయాణ మరణాల తగ్గింపు లక్ష్యంగా 2024 నుంచి రైల్వే బడ్జెట్‌ను 9 రెట్లు పెంచారు. 2014లో 248 కిలోమీటర్లకు పరిమితమైన మెట్రో సౌకర్యాన్ని 2025 నాటికి 1013 కిలోమీటర్లకు కేంద్ర ప్రభుత్వం విస్తరించింది. గడచిన ఐదేళ్లలో 3600 కిలోమీటర్ల మేర హై స్పీడ్ కారిడార్లను నిర్మించారు. అమ ృత్, అమ ృత్ 2.0 పథకాలలో భాగంగా 6,933 పట్టణాభివ ృద్ధి ప్రాజెక్టులను పూర్తిచేశారు. 2014 నుంచి గ్రామీణ ప్రాంతాలలో 3.96 లక్షల కిలోమీటర్ల రహదారులను నిర్మించారు. జాతీయ రహదారుల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. 2020%--%21లో రోజువారి సగటున 37 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేస్తూ సరికొత్త రికార్డు లిఖించారు. ఢిల్లీ%--%వడోదర ఎక్స్‌ప్రెస్ వేలో 2.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల కాంక్రీట్ పేవ్‌మెంట్‌ని కేవలం 24 గంటల్లో పూర్తిచేశారు. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవల ప్రారంభించారు. పదివేల అడుగుల ఎత్తున ప్రపంచంలోనే అత్యంత పొడవైన హైవే సొరంగం అటల్ టన్నెల్ నిర్మాణం దేశానికే గర్వకారణం. సుదర్శన్ సేతు నిర్మాణం, ముంబాయిలో నిర్మించిన అటల్ సేతు, నూతన పంబన్ వంతెన వంటివి మౌలిక వసతుల కల్పనలో కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనాలు. దశాబ్దాలుగా పూర్తికాని యూపీలోని సరయూ నహర్ ఇరిగేషన్ కెనాల్, బీహార్‌లోని కోసీ రైల్ మహాసేతు, కేరళలో కొల్లాం బైపాస్ ప్రాజెక్టు, బ్రహ్మపుత్ర నదిపై బోగీబీల్ రైలు%--%రోడ్డు వంతెన, ఢిల్లీ చుట్టూ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే వంటివి పూర్తిచేశారు. మౌలిక వసతుల కల్పన, అనుసంధానంలో జరిగిన వ ృద్ధి వల్ల దేశీయంగా, అంతర్జాతీయంగా వ్యాపార, వాణిజ్య రంగాలు బలోపేతమవుతాయి. తద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల ఆర్థిక పురోభివ ృద్ధి మరింత మెరుగవుతుంది. భవిష్యత్ భారతావనికి అవసరమైన మౌలిక వసతుల కల్పన దశాబ్దకాలంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది.

# చట్టం ఉన్నా.. వృద్ధులపై ఆగని వేధింపుల



తల్లిదండ్రులు చనిపోతే వారి అంత్యక్రియల్లో కూడా పాల్గొనని పిల్లలు ఉన్నారు. వయోధికులు తమ సంపాదనలో కొంత భాగాన్ని తమ కనీస అవసరాలకు ఖర్చు చేసుకోడానికి కూడా పిల్లల నుంచి అవరోధాలను ఎదుర్కొంటున్నారు! రాష్ట్రవ్యాప్తంగా మేము సేకరించిన సమాచారం ప్రకారం వయోధికులపై వేధింపుల్లో 35 శాతం ఆస్తుల కోసం, 30 శాతం పోషణ కోసం, 25 శాతం వైద్య చికిత్సల కోసం, 10 శాతం ఇతర కారణాల వల్ల జరుగుతున్నట్లు తెలుస్తోంది.

పిల్లలను కని, పెంచి వారు ప్రయోజకులుగా ఎదగడానికి సర్వశక్తులు ధారపోసిన తల్లిదండ్రులను జీవిత చరమాంకంలో ఆ పిల్లలే వారిని అవమానిస్తూ, నిత్యం వేధింపులకు గురిచేస్తున్నారు. ఇది అత్యంత బాధాకరం. ఈ వేధింపులకు కులం, మతం, ధనిక, బీద తేడా లేదు. అన్ని వర్గాల వయోధికులూ వేధింపులకు గురవుతున్నారు. వయోధికులు ప్రధానంగా తమ పిల్లల నుంచే కాక, సేవకులు, ఇరుగు పొరుగు, ఇతరుల నుంచి నిత్యం వేధింపులను ఎదుర్కొంటున్నారు. కొందరు పిల్లలు జీవితాల్లో స్థిరపడిన తర్వాత తల్లిదండ్రుల యోగక్షేమాలపట్ల ఆసక్తి కనబరచడం లేదు. దీంతో తల్లిదండ్రుల పోషణ బాధ్యతను అనవసరపు ఖర్చుగా భావిస్తున్నారు. తల్లిదండ్రులను కనీసం ఫోన్లో కూడా పలకరించడం లేదు. మరికొందరు తమ తల్లిదండ్రులను సూటిపోటి మాటలతో దూషిస్తున్నారు. వారిని కించపరచడం, వేళకు భోజన సదుపాయాలు కల్పించకుండా పస్తులుంచడం, వారి వైద్య చికిత్సల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి చేష'లతో కన్నవారిని వేధిస్తున్నారు. ఆస్తులను తమ పేర రాయాలని తల్లిదండ్రులను వేధిస్తూ శారీరకంగా హింసలకు గురిచేస్తున్నారు. తాము కోరుకున్న ఆస్తులు రాసివ్వలేదని..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతి భారతీయుడికి గౌరవప్రదంగా జీవించే హక్కును కల్పించింది. అలాగే 'తల్లిదండ్రులు, వయోధికుల పోషణ, సంక్షేమ చట్టం%--%2007' ప్రతి వయోధికుడికి పోషణ, రక్షణ, వైద్య సేవలు, చికిత్సల విషయంలో అండగా ఉన్నది. వయోధికులు గౌరవప్రదంగా జీవించాలని దేశంలోని చట్టాలు చెబుతున్నాయి. మన వేదాలు, ఉపనిషత్తులు, దర్శన గ్రంథాలు, సనాతన ధర్మం అన్నీ కూడా పిల్లలకు తల్లిదండ్రులే తొలి దైవాలని ఘోషిస్తున్నాయి.

అయినా వయోధికులపై వేధింపులు ఆగడం లేదు. కారణం.. చట్టాలను అమలు చేసే ప్రభుత్వ యంత్రాంగానికి, దానికి దిశానిర్దేశం చేసే పాలకులకు వయోధికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం. దేశంలోని ప్రజాప్రతినిధుల్లో వయోధికులు చాలామంది ఉన్నారు. అయినా వారికి దేశంలోని సాటి వయోధికుల సంక్షేమం పట్ల తగిన శ్రద్ధ లేదనేది వాస్తవం. దీనికి ఉదాహరణలు అనేకం. వయోధికుల సంక్షేమం కోసం 'వయోధికుల సంక్షేమ చట్టం%--%2007'ను తెచ్చినా ఆ చట్టం పట్ల ప్రజలకు కనీస అవగాహన కల్పించడానికి ఎవరూ క ృషి చేయడం లేదు. ఒకవేళ ఈ? చట్టంలోని అంశాలేవైనా వయోధికుల ప్రయోజనాలకు అవరోధంగా ఉన్నాయని వయోధికుల సంఘాలు విజ్ఞప్తి చేస్తే వాటిని సవరించేందుకు కూడా కేంద్రం 'సవరణ బిల్లు 2019'ను ప్రకటించింది. కానీ ఎంపీల ఉదాసీనత కారణంగా ఇప్పటివరకూ ఆ సవరణ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు రాలేదు.

వయోధికులపై వేధింపులను నిరోధించుటకు ఐక్యరాజ్యసమితి 2011 డిసెంబర్ 19న నాటి జనరల్ బాడీ సమావేశంలో ఓ తీర్మానం చేసింది. ప్రతి సంవత్సరం జూన్ 15ను 'ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన రోజు'గా పరిగణించాలని తెలిపింది. ఆ సందరరేగా సభ్య దేశాలు సభలు, సమావేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, వేధింపుల నివారణకు క ృషి చేయాలని ఐరాస పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా వయోధికులపై నానాటికీ వేధింపులు పెరిగిపోతున్నా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం 'ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన రోజు'న కూడా ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆసక్తి చూపడం లేదు. అందుకు సంబంధించిన సమావేశాలను నిర్వహించడం లేదు. ఈ తరుణంలో 'తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్' తల్లిదండ్రులు, వయోధికుల పోషణ, సంక్షేమ చట్టంలో 2007లోని ముఖ్యాంశాలను సూచించే బోర్డులను రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాలు, పోలీసు స్టేషన్లు, డివిజన్, జిల్లా కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసే బ ృహత్తర కార్యక్రమాన్ని 2025 మార్చి నుంచి చేపట్టింది. తద్వారా వయోధికులకు, యువతకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ యంత్రాంగానికి ఆ చట్టం పట్ల అవగాహన కలిగి వయోధికులపై వేధింపులు తగ్గిపోగలవని విశ్వసిస్తోంది. పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మా సంఘం కోరుకుంటోంది. %అ% పి. నర్సింహారావు రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ (రేపు ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన రోజు)

# వ్యర్థాలు తరలించరూ!

**భువనగిరి టౌన్, జూన్ 13** పట్టణ పారిశుధ్యం ప్రధాన లక్ష్యంగా అన్ని మునిసిపాలిటీలలో వం దరోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈమేరకు భువనగిరి మునిసిపాలిటీలో కూడా ప్రతీరోజు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మురుగు కాల్వల్లో పూడికతీత, అడ్డంకిగా ఉన్న చెట్లకొమ్మల నరికివేత, బస్తీలలో పేరుకుపోయిన వ్యర్థాల తరలింపు, మలేరియా నియంత్రణ పేరిట దోమల నివారణకు మురుగు నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ కూడా వేస్తున్నారు. వర్షాకా లం సమీపిస్తున్నందున వరద, మురుగు నీటి కాల్వల్లో పూడికతీతకు సుమారు రూ.10లక్షలతో టెండర్ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు పనులు కూడా అప్పగించారు. ఇంతవర కు బాగానే ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం 100రోజుల ప్రచారానికి తగినట్టుగా అమలు కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగు కాల్వలు తదితర ప్రాంతాల్లో తొలగించిన పిచ్చి మొక్కలు, నరికిన చెట్ల కొమ్మలు, మురు గు కాల్వల నుంచి తీసిన పూడిక తరలించడంలో చూపుతు న్న అలసత్వం ఆయా ప్రాంతాల్లో నూతన సమస్యలకు కారణమవుతున్నాయి. దుర్గంధంతోపాటు గాలులకు పరిస ర ప్రాంతాల్లోని జనావాసాల మధ్యకు చేరుతున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారుల కళ్లలో పడుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికైనా వంద రోజుల ప్రణాళికను సమగ్రంగా, చిత్తశుద్ధిగా అమలు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

**వైద్య శిబిరం..** వందరోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం భువనగి రి మునిసిపల్ పరిధిలో మెప్మా రిసోర్స్ పర్సన్లు, మహిళా సంఘాల సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే 2, 4, 6, 12, 13, 22, 23, 25, 26, 27, 28, 29వ వార్డులలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. కమిషనర్ జి.రామలింగం శానిటరీ ఇన్‌స్పెక్టర్ జిలాలుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ రజిత తదితరులు పాల్గొన్నారు



## సివిల్స్ కోచింగ్ దరఖాస్తు గడువు జూలై 8



**హైదరాబాద్, జూన్ 13** సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష 2026కు హాజరయ్యే అభ్యర్థులు కోచింగ్ కోసం జులై 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి సూచించారు. జులై 25 నుంచి 2026 ఏప్రిల్ 30వరకు 150 మంది అభ్యర్థులకు సైదాబాద్ టీజీ బీసీ స్టడీ సర్కిల్‌లో కోచింగ్ ఇస్తామన్నారు. అభ్యర్థులు సంబంధిత పత్రాలతో ఈ నెల 16నుంచి జులై 8వరకు సైదాబాద్, లక్ష్మినగర్ కాలనీ, రోడ్ నంబర్ 8లోని బీసీ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులు నేరుగా సమర్పించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు (ఠీఠీఠీ.జఛఛిట్టఠఛీడఛిజీటఛిజూ.ేఛిజజ.జౌఠి.జీ్ఞ?) ద్వారా దరఖాస్తులు అప్‌లోడ్ చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

## ఏఐజీ ఆస్పత్రిలో కేసీఆర్‌కు వైద్య పరీక్షలు

**హైదరాబాద్ సిటీ, జూన్ 13** మాజీ సీఎం కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆస్పత్రి అధినేత, చీఫ్ గ్యాస్ట్రో ఎంటారాలజిస్టు డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి కేసీఆర్‌కు వైద్య పరీక్షలు చేశారు. కేసీఆర్‌కు సాధారణ గ్యాస్ట్రిక్ పరీక్షలు చేసినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

# భూసేకరణే సవాల్

### 'గంధమల్ల' రిజర్వాయర్‌కు దాదాపు 1,100 ఎకరాలు

### గంధమల్ల, వీరారెడ్డిపల్లిలో భూసేకరణకు కసరత్తు

### రైతులు డిమాండ్‌కు, ప్రభుత్వ పరిహారానికి భారీ వ్యత్యాసం

**యాదాద్రి):** సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ జిల్లా యంత్రాంగానికి సవాల్‌గా మారింది. భూముల ధరలు రెట్టింపు కావడంతో, తమ విలువైన భూములను తక్కువ ధరకే ప్రభుత్వానికి అప్పగించేందుకు రైతులు ఒప్పుకోవడంలేదు. దీంతో జిల్లాలో ప్రధాన ప్రాజెక్ట్‌లైన గంధమల్ల, బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ నిర్మాణాలకు భూసేకరణ కష్టంగా మారింది. రైతులు ఎకరాకు రూ.40లక్షలు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం రూ.11.50లక్షలు మాత్రమే ఇస్తామంటోంది. రైతులకు భూసేకరణ చట్టం-2013 ప్రకారం పరిహారం చెల్లించనున్నారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంతో భూములు కోల్పోతోన్న రైతులకు ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ ధరలకు మూడింతలు చెల్లించేందుకు అంచనాలు సిద్ధంచేస్తోంది. శుక్రవారం కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టుల కింద భూముల సేకరణపై సమావేశం జరిగింది. ఈ సందరరేగా రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సీరియస్‌గా చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా అవార్డ్‌ను పాస్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే పరిహారం తీసుకునేందుకు రైతులను ఎలా ఒప్పించాలన్న అంశంపై కూడా అధికారులు చర్చించారు. అయితే మార్కెట్ ధర ప్రకారం ఈ ప్రాంతంలోని రైతులు రూ.40లక్షలకు తక్కువగా తీసుకునే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ ధర రూ.3.60లక్షల వరకు ఉంటుంది. ముంపునకు గురయ్యే ప్రాంతాల్లోని రైతులు అడుగుతున్న పరిహారానికి... ప్రభుత్వం చెల్లిస్తామన్న పరిహారానికి భారీ వ్యత్యాసం కన్పిస్తుంది. ఈ నేపథ్యంలో భూసేకరణ వేగవంతమయ్యేనా? రైతులను ఏవిధంగా ఒప్పించాలన్న అంశంపై జిల్లాయంత్రాంగం తీవ్రంగా కసరత్తు ప్రారంభించింది.

## భూసేకరణ బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదే..

జిల్లాలో చేపట్టిన గంధమల్ల, బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ తదితర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో భూసేకరణ బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలు తీసుకోవాలని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల జరిగిన సభలో ప్రకటించారు. రిజర్వాయర్లు, కాల్వల పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తిగా కావాలంటే భూసేకరణే ప్రధాన సమ స్య. అయితే రిజర్వాయర్‌తోపాటు సాగునీటి కాల్వల పునరుద్ధరణలో భూములు కోల్పోతోన్న రైతులు పరిహారం చెల్లింపుపై జిల్లాయంత్రాంగం కసరత్తు చేస్తోంది. తుర్కపల్లి మండలంలో గంధమల్ల రిజర్వాయర్ పనులకు ఈ నెల 6న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.575.57కోట్లతో నిర్మిస్తున్న పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. బీకేఎం-నవయుగ-ప్రసాద్ అనే సంస్థ కాంట్రా క్టు దక్కించుకుంది. రిజర్వాయర్ నిర్మాణంతో ముంపునకు గురయ్యే వీరారెడ్డిపల్లి, గంధమల్ల రెవెన్యూ గ్రామాల్లో దాదాపు 1,100ఎకరాల వరకు భూమిని సేకరించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అధికారులు భూముల రిజిస్ట్రేషన్ విలువ, మార్కెట్ ధరను పరిశీలించారు. ఎంత మేరకు రైతులకు పరిహారం అందించాలన్న అంశంపై జిల్లా యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే రైతులతో రెవెన్యూ అధికారులు చర్చలు జరిపారు. ప్రభుత్వం ఎకరాకు రూ.11.50లక్షల వరకు చెల్లిస్తుందని అధికారులు రైతులకు వివరించారు. అయితే ఇంత తక్కువ ధరకు తమ భూములు ఇచ్చేదిలేదని రైతులు తేల్చి చెబుతు న్నారు. మరోసారి రైతులతో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటుచేసి, నష్టపరిహారంపై తేల్చేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఆఖరికి దాదాపు రైతులకు ఎకరాకు రూ.17లక్షల నుంచి రూ.18లక్షల వరకు పరిహారం చెల్లించేలా ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపిన తర్వాత తుది నిర?యం తీసుకునే అవకాశం ఉంది.

## 9.8 టీఎంసీల నుంచి 1.41 టీసీఎంలకు పరిమితం

సముద్ర మట్టానికి అత్యంత ఎత్తయిన ప్రాంతంగా, నదీజలాల సదుపాయం లేని కరువు నేల యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాల మళ్లింపునకు చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు 14, 15,16 ప్యాకేజీల కింద పనులు ప్రారంభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2.50 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే 14, 15వ ప్యాకేజీలో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల వద్ద రిజర్వాయర్ నిర్మించేందుకు గత ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. ఎత్తిపోతల లింక్ ప్రాజెక్టులో చివరి(టెయిల్‌ఎండ్)లో గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లు ప్రతిపాదించారు. ప్రభుత్వం పూర్తి స్థాయి సర్వేకు ఆదేశించడంతో రిజర్వాయర్ నిర్మాణంతో కోల్పోతున్న భూముల్లో ప్రాజెక్టుకు సంబంధించిన హద్దురాళ్లను కూడా ఏర్పాటుచేశారు. ఈ రిజర్వాయర్‌ను మొదట 9.8 టీఎంసీలుగా నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా 2,450 క్యూసెక్కుల నీరు గంధమల్ల జలాశయానికి చేరేలా ప్రణాళికను రూపొందించారు. డిస్ట్రిబ్యూటరీ కాల్వల ద్వారా 6,467 ఎకరాలు, ప్రధాన ఎడమకాల్వ (ఎల్ఎంసీ) ద్వారా 37,814 ఎకరాలు, కుడికాల్వ (ఆర్ఎంసీ) ద్రావా 19,901 ఎకరాలు సాగునీరు అందించేందుకు అంచనాలు రూపొందించారు. ప్రధాన కాల్వ, డిస్ట్రిబ్యూటరీలకు 4,162 ఎకరాల భూమి అవసరం కాగా, రిజర్వాయర్ వల్ల 4,027ఎకరాల భూమితోపాటు 1,568 ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో గంధమల్ల, బచ్చలగూడెం, ఇందిరానగర్ గ్రామాలు పూర్తిగా ముంపునకు గురవుతుండగా వీరారెడ్డిపల్లిలో దాదాపు 1,800 ఎకరాలు వరకు భూములు కోల్పోయే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నిర్వాసితులు నిరసన వ్యక్తం చేయడంతో మరోసారి 4.28 టీఎంసీలకు తగ్గించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షలో గ్రామాలు ముంపునకు గురికాకుండా, భూసేకరణ కూడా తక్కువయ్యేట్టు.. రిజర్వాయర్‌ను 1.41 టీఎంసీలకు తగ్గించింది. దాదాపు 1,100ఎకరాల వరకు భూసేకరణకు సన్నాహాలు గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి దాదాపు 1,100 ఎకరాల వరకు భూమిని సేకరించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో కట్ట నిర్మించేందుకు దాదాపు 112 ఎకరాలు, ముం పు ప్రాంతాలైన గంధమల్లలో 650 ఎకరాలు,

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com